సహజీవన భావనల పావురాయి

# గీటురాయి

వారపత్రిక 26-4-2024 15/-



## మధ్య ప్రాచ్యంలో మరో యుద్ధం



రంగులు మార్చడమే రాజకీయమా?



కేజ్రీవాల్ అరెస్టు తర్వాత వార్తల్లో కనిపించిన అన్నా పేరు

సహజీవన భావాల పావురాయి
గీటురాయి
వారపత్రిక
GEETURAI WEEKLY
Sandesha Bhavanam, Lakkadkot,
Chatta Bazar, Hyderabad-500 002.
Ph: 040-24564583; 24576237
Email : geeturaiweekly@gmail.com
Website: www.tiptrust.in; geeturai.in

సంపుటి: 46 సంచిక: 17 హైదరాబాద్
శుక్రవారం 26 ఏప్రిల్ 2024 రూ.15-00
16 షవ్వాల్ 1445 హిజ్రీ

**తొలిగీటు**

**ఎవరయితే బిద్అత్ చేసేవాణ్ణి గౌరవిస్తాడో అతను ఇస్లాంను పడగొట్టడంలో సహాయపడిన వాడవుతాడు.**

– మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)

**సంపాదకులు**
**ఎస్.ఎమ్. మలిక్**

**అసోసియేట్ ఎడిటర్**
**అబ్దుల్ వాహెద్**

**ఎడిటోరియల్ ఇన్‌ఛార్జి**
**ముహమ్మద్ ముజాహిద్**

**సబ్ ఎడిటర్**
**యాఖూబ్ షరీఫ్**

గ్రాఫిక్స్
ఎల్. లక్ష్మీనారాయణ
ముహమ్మద్ రఫీఖ్

సర్క్యులేషన్ మేనేజర్
**అబ్దుల్ జలీల్, 9704317015**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. e-mail: geeturaiweekly@gmail.com



23

**మదర్సా నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదిగిన మొయినుద్దీన్**

## లోపల...

| | | |
|---|---|---|
| మందుల మాయ | ...... | 04 |
| మధ్యప్రాచ్యంలో మరో యుద్ధం! | ...... | 05 |
| విచక్షణా ప్రమాణం-25 | ...... | 08 |
| చరితార్థులు-2 : సుల్తాన్ వరియన్ కున్నతు కుంజాహమ్మద్ హాజి | ...... | 10 |
| కేజ్రీవాల్ అరెస్టు తర్వాత వార్తల్లో కనిపించిన అన్నా పేరు | ...... | 12 |
| వేసవి ప్రతాపం ఆహార భద్రతపై ప్రభావం | ...... | 15 |
| వెలుగుబాట (తఫ్‌హీముల్ ఖుర్ఆన్ అనువాదం) | ...... | 18 |
| అడుగుజాడలు | ...... | 19 |
| ఏ.సీ ఎలా ఉండాలి? | ...... | 20 |
| రంగులు మార్చడమే రాజకీయమా? | ...... | 22 |
| చేతబడి | ...... | 24 |
| అణిచివేతల ఉక్కుపాదం క్రింద చైనా ముస్లిములు | ...... | 26 |
| క్షమాగుణం | ...... | 28 |
| సూర్యచంద్రుల గురించి ఖుర్ఆన్ ఏమంటోంది? | ...... | 30 |
| ఆరోగ్యం | ...... | 31 |

**చాన్స్ వస్తే వదలకూడదు...**



సార్వత్రిక ఎన్నికలకు
మొదలయింది రణం
బైటపడత ఉందోయి
ఊసరెల్లి లాటి గుణం!
అపుడే అయిపోలేదట
ఉన్నది ఇంకా ముందు
రేపు మాపు ఏమైతదో
ఇదేనంట మంచిసందు!!

– యం.డి. ఉస్మాన్ ఖాన్

ఆలోచన

# మందుల మాయ

**దేశంలో** కోవిడ్ మొదటి అల వచ్చినప్పుడు, డాక్టర్లు కోవిడ్ రోగులను కాపాడ్డానికి ప్రయాసపడుతున్నప్పుడు పతంజలి ఆయుర్వేద తాము కాపాడేస్తామన్నారు. తాము తయారు చేసిన కోరోనిల్ టాబ్లెట్లు కోవిడ్ కు పరమౌషధమని చెప్పారు. చాలా పరిశోధించి కనిపెట్టిన మందు అని చెప్పుకున్నారు. కొరోనిల్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వంలోని ఇద్దరు మంత్రులు హర్ష వర్ధన్, నితిన్ గడ్కరిలు పాల్గొన్నారు. ఇదంతా చూస్తున్న ముంబయికి చెందిన డాక్టరు జయేష్ లేలే ఒక ఆర్టిఐ పిటీషను వేసి ఆయుష్ మంత్రిత్వశాఖ కొరోనిల్ ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం ఉందా? పతంజలి సంస్థతో ఆయుష్ కొలాబరేషన్ ఉందా? వగైరా ప్రశ్నలు అడిగారు. అలాంటి కొలాబరేషన్ ఏదీ లేదని కేవలం రోగనిరోధకశక్తి పెంచే మందుగా మాత్రమే ఆయుష్ దీన్ని ఆమోదించిందని కూడా మంత్రిత్వశాఖ తెలియజేసింది.

ఇండియన్ మెడికల్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ జయేష్ లేలే అప్పటి నుంచి పతంజలి మందుల గురించి సమాచారం సేకరించడం ప్రారంభించారు. జాతీయ పత్రికల్లో ఈ మందుల ప్రచారం జరుగుతుంది. మధుమేహం, థైరాయిడ్, ఫాటీ లివర్ వంటి వ్యాధులను చిటికలో తగ్గించేస్తామంటారు. ఇందులో చాలా వరకు సత్యదూరమైన మాటలే.

జయంత్ లేలే సుప్రీంకోర్టులో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున కేసు వేశారు. అలాగే కేరళ డ్రగ్స్ కంట్రోల్ విభాగం కూడా పతంజలి వ్యాపార ప్రకటనలతో మోసం చేస్తుందని కేసు వేశారు. పతంజలి దివ్య ఆమ్లరసం మధుమేహాన్ని తగ్గించేస్తుందని చెప్పారు, కాని హరిద్వార్‌లోని ఆయుర్వేద, యూనాని కార్యాలయాలు ఇది నిజం కాదని చెప్పాయి. 2022లో నేపాల్ డ్రగ్స్ రెగ్యులేటరీ సంస్థ పతంజలీ మందులను బ్లాక్ లిస్టు చేసింది. పతంజలీ మందుల విషయంలో క్లినికల్ ట్రయల్స్ నిర్వహించడం లేదనే ఆరోపణలు బలంగా వచ్చాయి. నాణ్యత విషయంలోను అనేక ఆరోపణలు వచ్చాయి. 2021లో సుప్రీంకోర్టు పతంజలీ సంస్థను ఇలాంటి వ్యాపార ప్రకటనలు ఇవ్వరాదని హెచ్చరించింది. చట్టాన్ని ఉల్లంఘించడం చేయబోమని కోర్టుకు మాట ఇచ్చిన పతంజలి 2023లో మళ్ళీ ఈ వ్యాపార ప్రకటనలతో తమ మందులు గొప్ప చికిత్స ఇస్తాయని చెప్పుకున్నారు.

సుప్రీంకోర్టు దీనిపై మండిపడింది. పతంజలి వ్యాపార ప్రకటనలపై నిషేధం విధించింది. ప్రభుత్వం ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని కూడా తప్పుపట్టింది. ఈ వ్యాపార ప్రకటనల్లో ముఖ్యంగా క్యాన్సర్, డయాబెటీస్, బ్లడ్ ప్రెషర్, గుండెవ్యాధుల వంటి వ్యాధుల విషయంలో మోసపూరితమైన ప్రకటనలు ఇవ్వడం నేరం. నిజానికి ప్రభుత్వం తలచుకుని ఉంటే ఈ వ్యవహారం కోర్టు వరకు వచ్చేది కాదు. పతంజలి కేవలం దేశంలోనే కాదు అమెరికా, కెనడా, బ్రిటన్, రష్యా, యుఏయిల్లో కూడా వ్యాపారం ప్రారంభించింది. కరోనిల్ మందును విడుదల చేస్తున్న కార్యక్రమంలో ఇద్దరు కేంద్ర మంత్రులు పాల్గొనడం పతంజలి సంస్థకు ఎలాంటి రాజకీయ పలుకుబడి ఉందో చాటి చెబుతోంది. పతంజలి సంస్థను హరిద్వార్లో స్వయంగా ప్రధాని మోడీ ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాబా రామ్‌దేవ్‌కు జడ్ కేటగిరీ సెక్యురిటీ ఇచ్చారు.

టైప్ వన్ డయాబెటిస్ ఉన్న పిల్లలు ఇన్సులిన్ వాడవలసిన అవసరం లేదని తమ మందులతో పూర్తి చికిత్స చేస్తామని ప్రకటించారు. దీనిపై కేసు పడిన 2022లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం పతంజలి సంస్థకు నోటీసు పంపించింది. ఆ తర్వాత ఈ ప్రకటనలు కొన్ని నెలలు ఆపేసి మళ్ళీ ప్రారంభించారు. తీవ్రమైన వ్యాధుల విషయంలో ఇలా తప్పుదారి పట్టించడమంటే రోగుల ప్రాణాలతో ఆడుకోవడమే అవుతుంది. కాని ప్రభుత్వాలు నోటీసులు ఇవ్వడం తప్ప మరో చర్య ఏదీ తీసుకోలేదు. మరోవైపు బాబా రామ్ దేవ్ అల్లోపతి వైద్యాన్ని అపహాస్యం చేస్తూ తనను ఎవరేం చేస్తారన్నట్లు వ్యవహరిస్తూ వచ్చారు.

చివరకు బాబా రామ్‌దేవ్ కోర్టులో హాజరై క్షమాపణలు చెప్పుకున్నా కోర్టు వినలేదు. బహిరంగ క్షమాపణలు చెప్పాలని పేర్కొంది. ఏది ఏమైనా తీవ్రవ్యాధులకు, దీర్ఘవ్యాధు లకు గురైన వారి నిస్సహాయతను తమకు అనుకూలంగా మార్చుకుని డబ్బు సంపాదించే సంస్థలపై ఇకనైనా ప్రభు త్వాలు కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలి. ✤

అబ్దుల్ వాహెద్




**దశాబ్ధాలుగా** ఈరాన్, ఇస్రాయీల్ మధ్య షాడో బాక్సింగ్ నడుస్తోంది. ఇప్పుడది ప్రత్యక్షదాడిగా మారింది. ఈరాన్ ప్రత్యక్షంగా క్షిపణులు, డ్రోన్లతో ఇస్రాయీల్ పై దాడి చేసింది. వస్తున్న వార్తల ప్రకారం 300కు పైగా మిస్సయిళ్ళు, డ్రోన్లను ఈరాన్ ప్రయోగించింది. ఇందులో 99 శాతం ఇస్రాయీల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ కూల్చేసిందని వార్తలు. ఈరాన్ బలహీనత దీనివల్ల బట్టబయలయ్యిందని, ఈరాన్ క్షిపణులు ఇస్రాయీల్‌ను ఏమీ చేయలేవని ఆ వెంటనే ప్రచారం మొదలయ్యింది. మనదేశంలో అయితే ఈ ప్రచారం సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. ఈరాన్ పని ఇక అయిపోయిందని, ఇస్రాయీల్ ఇప్పుడు ఈరాన్‌ను చావుదెబ్బ కొడుతుందని, ఈరాన్ చేసిన తప్పుకు ఏం చేయాలో తెలియక బిక్కుబిక్కుమంటుందని ... ఇలా నానా విధాల పోస్టులు వాట్సప్ యూనివర్సిటీ జ్ఞానులు ప్రచారంలో పెడుతున్నారు.

సిఎన్ఎన్‌లో తమారా ఖిల్బవీ రాసిన వ్యాసంలో ఏం చెప్పారో చూద్దాం-

మూడువందలకు పైగా క్షిపణులు, డ్రోన్లు జోర్డాన్, ఇరాక్ గగనతలాల పైనుంచి, అంటే అమెరికా మిలటరీ బేసులు ఉన్న దేశాల పైనుంచి ఎగిరాయి. ఇస్రాయీల్ మాత్రమే కాదు, చివరకు అరబ్బు దేశం జోర్డాన్‌తో సహా అమెరికా తదితర మిత్రదేశాలు ఈ క్షిపణులను కూల్చడంలో ఇస్రాయీల్‌కు సహాయం చేశాయి. సౌదీ నుంచి కూడా సహాయం అందిందని వార్తల వల్ల తెలుస్తోంది. ఈ దాడి గురించి ముందే వార్త ఉండడం వల్ల ఇస్రాయీల్ పౌరులు బంకర్లలో తల దాచుకున్నారు.

ఈ దాడి విఫలమయ్యిందా? కాస్త ఆలోచిస్తే, వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్రాయీల్ పై దాడి చేయడానికి ముందు స్పష్టమైన హెచ్చరికలు ఈరాన్ జారీ చేసింది. ఈరాన్‌కు సహాయం చేస్తున్న గ్రూపులు ఇస్రాయీల్ పొరుగు దేశాల్లో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని ఇస్రాయీల్ పొరుగు దేశాల నేలపై నుంచి ఈ దాడి ఈరాన్ చేయించే అవకాశాలు ఉన్నాయి. అలాంటి దాడులు గతంలో జరిగాయి కూడా. కాని ఈ సారి ఈరాన్ ప్రత్యక్షంగా తన నేలపై నుంచి వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇస్రాయీల్ పై దాడి చేసింది. అంటే క్షిపణులు ఇస్రాయీల్ చేరుకునే లోపల ఇస్రాయీల్‌కు రక్షణ ఏర్పాట్లు చేసుకునే పూర్తి అవకాశం ఇచ్చినట్లే. యుద్ధంలో మొదటి సూత్రం శత్రువుపై ఆకస్మికంగా, హఠాత్తుగా దాడి చేయడం. ఈ సూత్రాన్ని ఈరాన్ పాటించలేదు. స్పష్టమైన హెచ్చరికల తర్వాతే దాడి చేసింది. ఇస్రాయీల్ 99 శాతం మిస్సయిళ్ళను, డ్రోన్లను పడగొట్టామని చెప్పుకున్నప్పటికీ ఇస్రాయీల్‌లో అత్యంత పటిష్టమైన రక్షణ ఉన్న మిలటరీ బేస్‌ను ఈరాన్ దెబ్బ తీసిందన్నది మరిచిపోరాదు. ముందే హెచ్చరికలు ఇచ్చి, క్షిపణులు పడగొట్టడానికి అవసరమైన సమయం ఇచ్చి చేసిన దాడి ఇదన్నది స్పష్టంగా తెలుస్తున్న వాస్తవం.

ఈరాన్ ఈ దాడి చేయడానికి కారణం సిరియాలో ఈరాన్ దౌత్య

కార్యాలయంపై ఇస్రాయీల్ దాడి చేయడం. ఈ దాడిలో ఈరాన్ సైన్యాధికారితో సహా అనేకమంది మరణించారు. ఇస్రాయీల్ దాడి తర్వాత ఈరాన్ ఈ సమస్యను ఐక్యరాజ్యసమితికి తీసుకువెళ్ళింది. కాని ఇస్రాయీల్ మిత్రదేశాలు దౌత్యకార్యాలయంపై దాడి వంటి సీరియస్ వ్యవహారాన్ని కూడా తొక్కిపెట్టడానికి ప్రయత్నించాయి. ఇస్రాయీల్ ఇలాంటి పనులు ఇంతకు ముందు కూడా చాలా చేసింది. ఇప్పుడు కూడా ఈరాన్ నుంచి నిరసన తప్ప మరెలాంటి ప్రతిస్పందన ఉండదనే అందరూ అనుకున్నారు. కాని ఈరాన్ స్పష్టంగా ప్రతిదాడి చేస్తామని చెప్పింది. ఈరాన్ ప్రతిదాడిగా ఇస్రాయీల్ దౌత్యకార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంటే పరిస్థితి మరోలా ఉండేది. దౌత్యకార్యాలయాల వద్ద ఎయిర్ డిఫెన్సులు ఉండవు. కాని ఈరాన్ ప్రత్యక్షంగా ఇస్రాయీల్‌పై మిస్సయిల్ దాడికి పూనుకుంది. సిరియా, లెబనాన్, ఇరాక్‌లోని తన ప్రాక్సీలను వాడుకోలేదు. ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. ఇది ఇస్రాయీల్, అమెరికాలు ఊహించని పరిణామం.

ఈ దాడి తర్వాత యుద్ధం విస్తరించే ప్రమాదం లేకుండా ఈరాన్ పూర్తి జాగ్రత్తలు తీసుకుందని నిపుణులు వ్యాఖ్యానించారు. తమారా వ్యాసంలోను ఇదే విషయాన్ని వివరించారు. అంతేకాదు, ఈ దాడి గురించి పూర్తి సమాచారం ముందే అమెరికా తదితర దేశాల వద్ద ఉండడం గమనిస్తే ఈరాన్ ఈ సమాచారాన్ని ముందే అందించిందని కూడా స్పష్టంగా తెలుస్తోంది. అమెరికా దాని మిత్రపక్షాలు, పొరుగుదేశాలకు 72 గంటల ముందే తాము దాడి గురించి తెలియజేశామని ఈరాన్ హుస్సేన్ అమీర్ అబ్దుల్లా అన్నారు. వీటన్నింటిని గమనిస్తే ఈరాన్ చేసిన ఈ దాడి ఒక స్పష్టమైన సందేశం అందించడానికి ఉద్దేశించిందని తెలుస్తోంది. ఈరాన్ తలచుకుంటే ప్రత్యక్షంగా ఇస్రాయీల్‌పై దాడి చేయగలమన్న స్పష్టమైన సందేశం ఈ దాడి వెనుక ఉంది.

గతంలో డోనాల్డ్ ట్రంప్ కాలంలో కూడా ఇలాంటి సంఘటనే జరిగింది. ఈరాన్ సైన్యాధికారి ఖాసీం సులేమానీని అమెరికా దాడి చేసి చంపేసింది. ఈ సంఘటన 2020లో జరిగింది. ఆ తర్వాత ఈరాన్ అమెరికా దళాలకు 10 గంటల సమయం ఇచ్చి, అడ్వాన్సు హెచ్చరికల తర్వాత ఇరాక్‌లోని అమెరికా మిలటరీ బేస్ పై క్షిపణులతో దాడి చేసింది. ముందస్తు హెచ్చరికలు ఉండడంతో ప్రాణ నష్టం తప్పింది. ఈ దాడి ద్వారా తాము ఏం చేయగలమో అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చింది. ఈరాన్ దాడి తర్వాత అమెరికా ప్రతిదాడి చేయలేదు. యుద్ధం విస్తరించకుండా జాగ్రత్తలు తీసుకోక తప్పలేదు.

ఇస్రాయీల్ మిలిటరీ శక్తి గురించి ఇప్పటి వరకు చాలా చర్చలు జరిగాయి. ఇస్రాయీల్ ఐరన్ డోమ్ దుర్భేధ్యమైనదన్న ప్రచారం జోరుగా జరిగేది. కాని కొన్ని నెలల క్రితం హమాస్ ఇస్రాయీల్ దుర్భేధ్యమైన ఐరన్ డోములో పగుళ్ళెన్ని ఉన్నాయో బట్టబయలు చేసింది. వేలాది సాధారణ రాకెట్లతో విరుచుకుపడి ఐరన్ డోము బిత్తరపోయేలా చేసిన దాడి అందరికీ తెలిసిందే. నెలరోజుల క్రితం హిజ్బుల్లా సాధారణ రాకెట్టు ఐరన్ డోమును ఛేదించి లక్ష్యాలను తాకాయి. మొత్తం 37 రాకెట్లలో కేవలం 7 రాకెట్లను మాత్రమే ఇస్రాయీల్ పడగొట్టగలిగింది. మిగిలినవి లక్ష్యాలను ఛేదించాయి. మొన్న ఏప్రిల్ 17వ తేదీన హిజ్బుల్లా డ్రోన్లతో ఇస్రాయీల్ సైనికులపై దాడి చేసింది. 14 మంది సైనికులు తీవ్రగాయాల పాలయ్యారు. ఇస్రాయీల్ ఎయిర్ డిఫెన్సు సిస్టమ్‌లోని బలహీనతలు చాలా సందర్భాల్లో బట్టబయలయ్యాయి.

ది గార్డియన్ పత్రికలో పీటర్ బోమంట్ రాసిన వ్యాసం కూడా ఈ వాస్తవాలను తెలియజేస్తోంది. ఇంతకు ముందు మాదిరిగా ఇప్పుడు ఈరాన్ కు భయసందేహాలు లేవు. ప్రాక్సీలపై ఆధారపడడం కూడా లేదు. గతంలో అనేకసార్లు ఇష్టారాజ్యంగా దాడి చేసిన ఇస్రాయీల్ ఇప్పుడు కొత్త వాస్తవాలను జీర్ణం చేసుకోక తప్పని పరిస్థితి ఈ దాడి సృష్టించింది. హమాస్ దాడి తర్వాత ఇస్రాయీల్ ఐరన్ డోమ్ డొల్లతనం అందరికీ తెలియవచ్చింది. ఆ దాడి తర్వాత ఇస్రాయీల్ గాజాపై విరుచుకుపడింది. హమాస్‌ను సర్వనాశనం చేస్తామన్నారు. ఇప్పటి వరకు వస్తున్న వార్తలను బట్టి తెలిసిందేమంటే, గాజాలో ఇస్రాయీల్ సాధారణ ప్రజలను, పిల్లలను చంపుతోంది. ఆసుపత్రులపై దాడులు చేస్తోంది. వేలాది మందిని పొట్టనపెట్టుకుంది. కాని హమాస్‌ను నిర్వీర్యం చేయడంలో ఇస్రాయీల్ ఏ మాత్రం విజయం సాధించలేదని చాలా మంది విశ్లేషకులు చెబుతున్నారు. పైగా ఇస్రాయీల్ చాలా గర్వంగా చెప్పుకునే అత్యాధునిక ట్యాంకులు, రాడార్ వ్యవస్థతో అత్యాధునిక ఆయుధశక్తి కలిగిన ట్యాంకులను కూడా హమాస్, హిజ్బుల్లా మిలిటెంట్లు సాధారణ రాకెట్లతో అతి దగ్గరగా వచ్చి దాడి చేయడం ద్వారా దెబ్బతీస్తున్న వార్తలు వచ్చాయి. ఈ యుద్ధంలో గాజాలో ఇస్రాయీల్ అమానుషాలను ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. కాని ఇప్పుడు ఈరాన్ దాడి తర్వాత మరోసారి ఇస్రాయీల్ మిత్రదేశాలు ఇస్రాయీల్‌పై దాడి జరిగిందన్న ప్రచారంతో గాజాలో ఇస్రాయీల్ చేసిన అమానుషాలను కప్పిపుచ్చే అవకాశం దొరికింది.

ఇస్రాయీల్ విషయంలో ఇప్పుడు హమాస్ భయపడడం లేదు, హిజ్బుల్లా భయపడడం లేదు. ఈరాన్ తనకు భయం లేదన్నది ఈ దాడితో చాటి చెప్పింది. పైగా ఈ దాడిని ఆపడానికి ఇస్రాయీల్ దాదాపు బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు పెట్టవలసి వచ్చింది. ఈ దాడి చేయడానికి ఈరాన్ కేవలం 35 మిలియన్ డాలర్లు మాత్రమే ఖర్చు పెట్టిందని వార్తలు తెలియజేస్తున్నాయి. ఇప్పుడు ఈరాన్‌పై ఇస్రాయీల్ ప్రతిదాడి చేస్తే తాము సహాయం చేసేది లేదని అమెరికా ప్రకటించింది. ఈరాన్ దాడిని అడ్డుకోడానికి సహాయపడిన జోర్డాన్, సౌదీ వంటి అరబ్బు దేశాలు కూడా ఇస్రాయీల్ దాడి చేస్తానంటే

ఎలాంటి సహాయమూ అందించే రిస్కు తీసుకోవు. మరోవైపు రష్యా బాహాటంగా ఈరాన్ పక్షాన ఉన్నానని ప్రకటించింది.

గమనించవలసిన విషయమేమిటంటే, డెమస్కస్‌లో ఈరాన్ దౌత్యకార్యాలయంపై దాడికి ముందు ఇస్రాయీల్ కనీసం అమెరికాకు కూడా సమాచారం ఇవ్వలేదు. కొన్ని వార్తల ప్రకారం కేవలం ఒక్క నిముషం ముందు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. కాని ఈరాన్ 72 గంటల ముందు హెచ్చరికలు జారీ చేసి మరీ దాడి చేసింది.

ఈరాన్ చేసిన ఈ దాడిని మిలటరీ నిపుణులు విశ్లేషించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈరాన్ యుద్ధ వ్యూహం చాలా మందిని ఆశ్చర్య పరిచింది. ఈరాన్ మొదట ఆత్మాహుతి డ్రోన్లను పంపించింది. ఇస్రాయీల్ పై ఈ డ్రోన్లు ఎగురుతున్నప్పుడు సహజంగానే ఐరన్ డోము యాక్టివేట్ అయ్యింది. వీటిని పడగొట్టడానికి మిస్సయిళ్ళు ఫైర్ అయ్యాయి. అమెరికా తదితర మిత్రదేశాలు కూడా ఈ డ్రోన్లను పడగొట్టడానికి సహాయపడ్డాయి. ఈ డ్రోన్లను పడగొట్టడానికి ఇస్రాయీల్ తన మిస్సయిళ్లను వాడక తప్పలేదు. నిజానికి ఇదంతా యుద్ధతంత్రం. హమాస్ కూడా ఇలాంటి యుద్ధతంత్రాన్నే ప్రయోగించింది. వేలాది సాధారణ రాకెట్లను ప్రయోగించడం ద్వారా ఐరన్ డోమును గందరగోళానికి గురిచేసింది. ఇస్రాయీల్ ఎయిర్ డిఫెన్సు డ్రోన్లను పడగొట్టడంలో బిజీ అయిపోయింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఈరాన్ ఈ డ్రోన్లనే రష్యాకు ఇచ్చింది. ఈ డ్రోన్లే ఉక్రెయిన్‌లో బీభత్సం సృష్టించాయి. ఈ డ్రోన్ల విషయంలో భయం ఉండడం వల్ల వీటిని పడగొట్టడానికి ఇస్రాయీల్, అమెరికా దాని మిత్రదేశాలు పూర్తి సామర్థ్యం, ఆయుధాలు ఉపయోగించాయి. ఆ తర్వాతి అల... ఈరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. గగనతలంలో ఈ క్షిపణుల విన్యాసాలు కూడా ఇస్రాయీల్ ఎయిర్ డిఫెన్సును అయోమయానికి గురిచేశాయన్న వార్తలు వచ్చాయి.

వందలాది క్షిపణులు ప్రయోగించినప్పుడు వాటిని పడగొట్టడానికి కూడా ఇస్రాయీల్ ఎయిర్ డిఫెన్సులోని ఆయుధాలు ఖర్చయ్యాయి. నిజానికి ఈరాన్ ప్రయోగించిన ఆ క్షిపణుల్లో వార్ హెడ్లు ఉన్నాయో లేదో కూడా ఇస్రాయీల్‌కు తెలియని స్థితి. డమ్మి మిస్సయిళ్ళను పడగొట్టడానికి కూడా ఖరీదైన ఎయిర్ డిఫెన్సు వాడక తప్పలేదు. వీటిని పడగొట్టడానికి చాలా వరకు ఆమ్యునేషన్ వాడేసిన తర్వాత ఈరాన్ హైపర్ సోనిక్ క్షిపణులు ఇస్రాయీల్ మిలటరీ బేసులపై విధ్వంసం సృష్టించాయి. దాదాపు 7 హైపర్ సోనిక్ మిస్సయిళ్ళను ఈరాన్ ప్రయోగించిందని, ఇందులో 5 లక్ష్యాన్ని ఛేదించాయని వార్తలు వస్తున్నాయి. అంటే ఇస్రాయీల్ ఎయిర్ డిఫెన్సు వాటిని ఏమీ చేయలేకపోయింది. ఎక్కడి నుంచి సిరియా దౌత్యకార్యాలయంపై దాడి జరిగిందో ఆ ఎయిర్ బేస్‌ను ఈరాన్ ధ్వంసం చేసిందన్న వార్త కూడా వచ్చింది. ఏది ఏమైనా ఈ దాడి తర్వాత ఈరాన్ స్పష్టమైన సందేశం ఇస్రాయీల్‌కు, అమెరికాకు ఇచ్చింది. ఇప్పుడు మధ్యప్రాచ్యంలో సమీకరణాలు మారే అవకాశాలున్నాయి.

ఈరాన్ వద్ద హైపర్ సోనిక్ మిస్సయిళ్ళున్నాయి, అవి లక్ష్యాలను ఖచ్చితంగా ఛేదిస్తాయన్న సంకేతాలు కూడా ప్రపంచం గమనిస్తోంది. ఆయుధవ్యాపారులుగా అమెరికా, ఇస్రాయీల్ దేశాలకు ఇది పెద్ద దెబ్బ. ఈరాన్ ఇప్పుడు ఆయుధాలను తయారు చేసుకోవడమే కాదు, ఇతర దేశాలకు అమ్ముతోంది. ఈరాన్ హైపర్ సోనిక్ మిస్సయిళ్ళు ఎయిర్ డిఫెన్సును అవలీలగా ఛేదిస్తాయన్న వార్త ప్రచారంలోకి వస్తే అమెరికాకు చాలా నష్టం.

ఈరాన్ ఇప్పటి వరకు ప్రత్యక్షంగా ఇస్రాయీల్‌తో ఘర్షణకు దిగలేదు. మోసీన్ ఫకీజాదా ఈరాన్ న్యూక్లియర్ సైంటిస్టు ఆయన్ను ఇస్రాయీల్ హతమార్చింది. ఇలాంటి అనేక సంఘటనలున్నాయి. కాని ఈరాన్ ఎప్పుడు ఇస్రాయీల్ తో ప్రత్యక్షంగా తలపడలేదు. ప్రాక్సీలతో యుద్ధం చేస్తుందన్న ఆరోపణలు ఎప్పటి నుంచో ఉన్నాయి. అవి చాలా వరకు నిజం కూడాను. కాని ఇప్పుడు ఈరాన్ ఈ సంకోచాలన్నింటిని దాటేసింది. ప్రత్యక్షంగా, హెచ్చరికలు జారీ చేసి మరీ దాడికి దిగింది. ఇస్రాయీల్ నౌకను ఈరాన్ హైజాక్ చేసి తీసుకుపోయింది. హైపర్ సోనిక్ మిస్సయిళ్ళ సత్తా చాటి చెప్పింది. ఇది కొత్త పరిణామం. మధ్యప్రాచ్యంలో ఇది కొత్త సమీకరణాలకు కారణం కావచ్చు.

హిజ్బుల్లా, హూతీ, హమాస్‌లు మరోవైపు ముప్పుతిప్పలు పెడుతున్నాయి. అమెరికా ఇప్పుడు ఇస్రాయీల్‌కు సహాయం చేసే పరిస్థితిలో లేదు. అమెరికా సహాయం లేకపోతే ఇస్రాయీల్ నిలబడడం కష్టం.

ఈ దాడిలో ఈరాన్ ఉద్దేశ్యాలు స్పష్టంగా తెలుస్తున్నాయి. ఇస్రాయీల్‌కు తమ శక్తి సామర్థ్యాలు తెలియజేయడం, మరోసారి దుందుడుకు చేష్టలకు పాల్పడితే ఈసారి దాడి మరోరకంగా ఉంటుందన్న విషయం అర్థమయ్యేలా చేయడం ముఖ్య ఉద్దేశ్యంగా కనిపిస్తుంది. అందువల్లనే ముందస్తు హెచ్చరికలతో ప్రాణనష్టం జరక్కుండా జాగ్రత్తలతో, కేవలం ఎయిర్ బేస్, మిలటరీ స్థావరాలు మాత్రమే లక్ష్యంగా జరిగిన దాడి ఇది. ముందస్తు హెచ్చరికలు లేనట్లయితే ఏ స్థాయిలో నష్టం కలిగించే శక్తి ఈ దాడికి ఉందో ఇప్పటికే ఇస్రాయీల్‌లోని మీడియా కూడా గుర్తించింది.

ఇప్పుడు ఇస్రాయీల్ ఏం చేస్తుంది? నెతన్యాహు రాజకీయ భవిష్యత్తు దీనిపై ఆధారపడి ఉంది. ఇప్పటికే దేశంలో ఆయన పట్ల వ్యతిరేకత తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితుల్లో యుద్ధం మరింత విస్తరించకుండా, ఈరాన్ ప్రతిచర్యను గుర్తించి ఊరుకుంటే బలహీనమైన ప్రధానిగా మారతాడు. పైగా హమాస్ దాడి తర్వాత ఆయన్ను అందరూ బలహీనమైన ప్రధానిగానే చూస్తున్నారు. ఇప్పుడు ఈరాన్ దాడి నెతన్యాహును మరింత ఇరకాటంలో పెట్టింది. తన పదవి కాపాడుకోడానికి బహుశా ఆయన ప్రతిదాడికి దిగవచ్చని పలువురు భావిస్తున్నారు. అదే జరిగితే మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధం తప్పదని చాలా మంది భయపడుతున్నారు. ✤

అధ్యాయం -8

26

# విచక్షణా ప్రమాణం

ఎస్.ఎమ్. మలిక్

## 3. ఆయన ప్రత్యేకతలు

### ఇదొక రాయి మాత్రమే!

ఒకసారి మహనీయ ఉమర్ (ర) దైవ గృహం కాబాలోని 'హ్రజుల్ అస్వద్' వద్దకు వచ్చి దాన్ని చుంబించారు, పిదప దాన్ని సంబోధించి ఇలా పలికారు, "నీవు కేవలం ఒక శిలవు మాత్రమే. ఎవరికీ ఎటువంటి నష్టమూ కలిగించ లేవు, లాభమూ చేకూర్చ లేవు. నేను నిన్ను ప్రవక్తశ్రీ(స) చుంబిస్తూ ఉండగా చూడక పోతే నిన్ను ఎన్నడూ ముద్దాడే వాణ్ణి కాను!" అన్నారు.

### దివ్య కుర్ఆన్ సమీకరణ

మహనీయ అబూబక్ర్ సిద్దీక్(ర) కాలంలో, యమామ యుద్ధం తరువాత మహనీయ ఉమర్(ర) ఆయన వద్దకు వెళ్లి 'యమామ యుద్ధంలో అనేక మంది కుర్ఆన్ స్మర్తలు అమరగతులయ్యారు, ఇలాగే అమరగతులవుతూ ఉంటే కుర్ఆన్ ఎంతగానో స్మరణ లోనుంచి సమసిపోవచ్చు. అందు వల్ల వ్రాతమూలకంగా ఉన్న కుర్ఆన్ని ఏకత్రం చేయడం అవసరం' అని సూచించారు. అప్పుడు మహనీయ అబూ బక్ర్, 'దైవ సందేశహరులు(స) చేయని పని కొరకు ఎలా పూనుకునేది?' అని తొలుత సందేహించారు. తరువాత మనసు విప్పారగా దానికి సమ్మతించారు. దాని మీదట మహనీయ జైద్ బిన్ సాబిత్ ఆధ్వర్యంలో ఒక బృందానికి దివ్య కుర్ఆన్ని సమీకరించే బాధ్యత అప్పగించారు.

### ఆయనంటే జడుపు

ఒకసారి మహనీయ ఉమర్, ప్రవక్తశ్రీ(స) ఇంట ప్రవేశం కొరకు అనుమతి కోరారు. ఆ సమయంలో కొందరు మహిళలు ప్రవక్త మహనీయుల వద్ద కూర్చొని ఏదో విషయం మాటలాడుతున్నారు. వారు ఉమర్ ఫారూక్ కంఠం వినగానే చాటున వెళ్లిపోయారు. ప్రవక్తశ్రీ ఉమర్(ర)కు అనుమతి నిచ్చారు. ఆయన రాగానే ప్రవక్త మహనీయులు ముసి ముసిగా నవ్వుకున్నారు. అది గమనించి ఉమర్, "దైవం మిమ్మల్ని ఇలాగే ఆనందంగా ఉంచాలి" అని పలికారు. దానికి ప్రవక్తశ్రీ, "నాకు ఇప్పుడు నా వద్ద ఉన్న స్త్రీల పట్ల ఆశ్చర్యం కలుగుతోంది, నీ కంఠం వినగానే చాటుగా వెళ్లి పోయారు"అన్నారు.

దానికి ఉమర్(ర), "భయపడటానికి మీరు అధికంగా అర్హులు ప్రవక్తా!" అన్నారు. ఇంకా ఆ మహిళల్ని సంబో ధించి, "మీరు ప్రవక్త మహనీయులకు కాక నాకు భయపడ

తారా?'' అని అడిగారు. ఆ స్త్రీలు, ''అవును, మీరు మహా కోపిష్టి!'' అని సమాధానం ఇచ్చారు. ఆ పైన ప్రవక్తశ్రీ, ''ఖత్తాబ్ తనయుడా! నా ప్రాణం ఎవని హస్తగతమయి ఉందో ఆయన మీద ఒట్టు! నిన్ను చూసి షైతాన్ కూడా తన దారి మరలించు కుంటాడు!'' అన్నారు.

ఒకసారి ఏదో ఓ పోరాట కార్యక్రమం నుంచి ప్రవక్త మహ నీయులు తిరిగి వచ్చిన తర్వాత ఓ నల్లని మహిళ వచ్చి, ''ప్రవక్తా! తమరు ఈ పోరు యాత్ర నుంచి సురక్షితంగా తిరిగి వస్తే మీ సమక్షంలో డప్పు వాయిస్తూ పాట పాడుతానని మొక్కుకున్నాను, నాకు అనుమతి నివ్వండి'' అని వేడుకుంది. ఆయన, ''నీవు నిజంగానే మొక్కుకుంటే వాయించు'' అని అనుమతించారు. ఆమె వాయించడం మొదలెట్టింది అప్పుడు ఆయన అక్కడే ఉన్నారు. ఆమె వాయిస్తూ ఉండగా మహనీయ అబూబక్ర్ సిద్దీక్ వచ్చారు, మహనీయ అలీ వచ్చారు, పిదప మహనీయ ఉస్మాన్ వచ్చారు, ఆమె వాయి స్తూనే ఉంది. ఇక మహనీయ ఉమర్ రాగానే ఆమె వాయిం చడం మానేసి డప్పు మీదనే కూర్చుండి పోయింది.

అప్పుడు ప్రవక్తశ్రీ అన్నారు, ''ఉమర్! నీవంటే షైతాన్ కూడా భయపడతాడు. నేను కూర్చొని ఉండగా ఈమె డప్పు వాయిం చింది, అబూ బక్ర్ వచ్చారు, అలీ వచ్చారు, ఉస్మాన్ వచ్చారు అయినా వాయిస్తూనే ఉంది. కాని ఉమర్! నీవు రాగానే నీ భయం కారణంగా డప్పు దాచేసింది'' అన్నారు.

## ఉత్తరదాయిత్వం

ఒక రోజు మహనీయ ఉమర్(ర) ప్రసంగిస్తూ, ''జనులారా! మీ బాధ్యులయిన వారి మాట వినాలి, వారి విధేయత పాటిం చాలి'' అన్న మాట పలికారు. అప్పుడు ఓ వ్యక్తి లేచి, ''అమీ రుల్ మూ'మినీన్! మాట వినడమూ జరగదు, విధేయత పాటించడమూ జరగదు'' అన్నాడు. ఆయన, ''అయ్యా దైవ దాసుడా, ఎందుకూ?'' అని అడిగారు. ''యుద్ధ ప్రాప్తిలో పంచిన వస్త్రంలో మాకు ఎవరికీ చొక్కా కుట్టడం సాధ్యం కాదు, కాని మీరు చొక్కా ఎలా కుట్టించారు?'' ప్రశ్నించాడు అతను.

''అయితే ఆగు, దీనికి సమాధానం నేనివ్వను, మరొకరు ఇస్తారు'' అని తన కుమారుణ్ణి పిలిచారు. అబ్దుల్లా బిన్ ఉమర్ ముందుకు వచ్చి విశద పరిచారు, ''ఒక వస్త్రం మా నాన్న చొక్కాకు సరిపడలేదు, నాకు లభించిన వస్త్రాన్నీ ఆయనకు ఇచ్చి వేశాను, ఆయన చొక్కా పూర్తి కావాలని'' అన్నారు. ఈ మాట విని అందరూ తృప్తి చెందారు. అప్పుడు ప్రశ్నించిన వ్యక్తి, ఎంతో వినమ్రంగా, గౌరవంగా విన్నవించు కున్నాడు, ''అమీరుల్ మూ'మినీన్! మీరు ఏ ఆదేశమిచ్చినా మేము పాలించడానికి సిద్ధమే'' అని.

## ప్రాక్పశ్చిమాల నాయకుడు!

మహనీయ ఉమర్(ర) పరిపాలిత రాజ్యం తూర్పు నుండి పడమర వరకు వ్యాపించి ఉండేది. అయినా ఆయన బాధ్యతా భావం ఎంతో నిశితమయింది. నిరాడంబరత ఏ మేరకు ఉండేదంటే పచ్చి నేలపైనే కూర్చుండిపోయేవారు. ఓ సాధారణ వ్యక్తిలా!

ఒకసారి విశ్వాసుల మాతృమూర్తి, ఆయన కూతురు, మహ నీయ హఫ్సా(ర) ఆయన వద్దకు వచ్చి, తన తండ్రి ఈ జీవితం, ప్రపంచం పట్ల వ్యవహరిస్తున్న తీరు, ఇంట తాండవిస్తున్న లేమి, బీదరికం చూసి విన్నవించుకున్నారు, ''నిస్సందేహంగా ఇప్పుడు దైవం ఎంతో శుభాన్ని, సంపన్నతనూ అనుగ్రహిం చాడు. ఆహార పదార్థాలు సయితం పుష్కలంగా ప్రసాదిం చాడు. ఇప్పుడయినా మీరు మంచి ఆహారం భుజించరెం దుకు, మంచి దుస్తులు ధరించరెందుకు?'' అని. దానికి ఆయన, ''ఈ విషయాన్ని నేను నీతో ఎంత సేపయినా చర్చిం చగలను'' అంటూ ప్రవక్త శ్రీ జీవితాన్ని ప్రస్తావించారు. ఆయన (స) గడిపిన కఠోర దినాలను గుర్తు చేయసాగారు.

మహనీయ హఫ్సా(ర) అదంతా విని రోదించడం మొద లెట్టారు. ఆయన(ర) ఇలా నుడివారు, ''నేను ఆలోచించే దంతా ఒక్కటే తల్లి, అదేమిటంటే నాకు ముందు ఇద్దరు నాయకులు ఈ లోకంలో కఠిన జీవితం గడిపి వెళ్ళారు, నేను కూడా వారిని అనుసరించి అనంత జీవితంలో వారి తోపాటు ఉత్తమంగా గడప గలనేమో అన్నది మాత్రమే నా తలంపునమ్మా, అంతే, మరేమీ కాదు''.

## చక్కదిద్దే వారున్నారు!

ఖలీఫా మహనీయ ఉమర్(ర) ఒక సారి తన ప్రసంగంలో, ''జనులారా! మీలో ఎవరయినా నేను తప్పు చేసినట్లు గమ నిస్తే నన్ను వెంటనే చక్కదిద్దండి'' అన్నారు. ఓ వ్యక్తి దిగ్గున లేచి నిలబడి, ''దైవం మీద ఒట్టు! మీరు ఏదయినా తప్పు చేసినట్లు చూస్తే మిమ్మల్ని కరవాలంతో చక్కదిద్దగలం'' అన్నాడు. అది విని మహనీయ ఉమర్(ర) దైవ స్తోత్రం చేశారు,

''స్తోత్రం సర్వం దైవం కొరకే! ఆయన ఈ సముదాయంలో ఇటువంటి వారినీ సృజించాడు, వీరికి ఉమర్ ఏదయినా తప్పు చేసినట్లయితే ఉమర్ చేసిన తప్పుడు పనిని తమ కరవాలంతో చక్కదిద్దే ధైర్యం ఉంది'' అని తృప్తిగా అన్నారు.

## మనిషిని కొలిచే ప్రమాణం

ఒకసారి ఓ వ్యక్తి మహనీయ ఉమర్ ఫారూక్(ర) వద్దకు మరో వ్యక్తి పక్షాన సాక్ష్యం ఇవ్వడానికి ముందుకు వచ్చాడు. ఆయన ఇంకొక వ్యక్తిని అడిగారు, "ఈ వ్యక్తి నమ్మదగిన వాడేనా, ఇతని సాక్ష్యం స్వీకార యోగ్యమేనా?" అని. అతను, "ఇతను నమ్మదగ్గ వాడేనని నేను సాక్ష్యం ఇవ్వగలను" అన్నాడు ధీమాగా. మహనీయ ఉమర్ అతని వైపున పరికించి చూస్తూ అడిగారు,

"నీవు ఇతని పొరుగువాడివా?"

అతను, కాదని అన్నాడు. ఆయన మరో ప్రశ్న వేశారు,

"నీవు అతనితోపాటు ఒక రోజయినా గడిపావా, అతన్ని గురించి తెలుసుకునేందుకు?"

దీనికీ అతను లేదని అన్నాడు. "మరి నీవు అతనితోపాటు ఎప్పుడయినా ప్రయాణం చేశావా?" అని ప్రశ్నించారు మహనీయ ఉమర్.

అతను లేదనే అన్నాడు. అప్పుడు ఆయన(ర), "బహుశా నీవు అతన్ని మస్జిద్‌లో నమాజ్ చేస్తూ ఉండగా చూసి ఉంటావు" అని పలికారు.

అతను వెంటనే, "అవునండీ" అన్నాడు.

అప్పుడు ఆయన(ర) "అయితే బాబూ, నీవు అతన్ని ఏమీ ఎరుగవు, వెళ్ళు" అన్నారు!

## శ్లాఘనీయం విశ్వాస స్థిరత్వం!

సహచర మాన్యులు మహనీయ అబ్దుల్లా బిన్ హుజాఫా(ర) రోమనులకు పట్టుబడ్డారు. ఆయన్ని వారు తమ చక్రవర్తి హెరాక్లియస్ వద్దకు తీసుకువెళ్లారు. చక్రవర్తి ఆయనతో అన్నాడు, "క్రైస్తవం స్వీకరించు, నిన్ను నా రాజ్యంలో పదవి ఇస్తాను, నా కూతుర్ని నీకిచ్చి పెళ్ళి కూడా చేస్తాను" అన్నాడు. ఆయన దానికి, "మహారాజా! నీవు నీ సామ్రాజ్యం, ఇంకా అరేబియా మొత్తం నాకు ఇచ్చినా నేను ఒక్క క్షణం కూడా మహనీయ ముహమ్మద్(స) ధర్మం నుంచి తొలగమన్నా అది నాకు సమ్మతం కాదు" అన్నారు.

చక్రవర్తి బెదిరించాడు, అయితే నిన్ను చంపివేస్తానని. అది నీ ఇష్టం అన్నారు ఆయన. చక్రవర్తి ఆదేశం మేరకు ఆయన్ని శిలువ పై నెక్కించారు. విలుకాండ్రుల్ని అబ్దుల్లా కాళ్లు చేతులకు దగ్గరగా అంబులు వెయ్యమని ఆదేశించాడు చక్రవర్తి. వారు అంబులు విసురుతూ ఉండగా చక్రవర్తి ఆయనకు క్రైస్తవం స్వీకరించమని పిలుపు కూడా ఇస్తూ ఉన్నాడు. ఆయన నిరంతరం దాన్ని తిరస్కరిస్తూనే ఉన్నారు. చక్రవర్తి శిలువ నుంచి క్రిందికి దింపమన్నారు. ఆ తరువాత ఓ పెద్ద ఇత్తడి డేగిశ తెప్పించి అందులో నూనె ఉడక బెట్టారు.

ఆ పైన ఓ ముస్లిమ్ ఖైదీని రప్పించి, అబ్దుల్లా బిన్ హుజాఫా కళ్ళెదుటే అతన్ని ఆ ఉడుకుతున్న నూనెలో పడ వేయడం జరిగింది. కొన్ని క్షణాల్లో అతని మాంసం మాడిపోయింది. ఎముకలు బయటపడ్డాయి. చక్రవర్తి మరోసారి అబ్దుల్లా బిన్ హుజాఫాకు క్రైస్తవం స్వీకరించేందుకు పురికొలిపాడు. ఆయన మరోసారి గట్టిగా తిరస్కరించారు. చక్రవర్తి అబ్దుల్లాను కూడా ఆ డేగిశలో పడవేసే ఆదేశమిచ్చాడు. ఆయన్ని పడవేసేందుకు క్రేన్ లాంటి యంత్రం వద్దకు తీసుకు వెళ్లగానే ఆయన అప్రయత్నంగా ఏడ్వసాగారు. అప్పుడు చక్రవర్తికి గట్టి నమ్మకం కలిగింది, ఆయన క్రైస్తవం స్వీకరిస్తారని. అతను అబ్దుల్లాను పిలిపించాడు.

ఆయన అలా రోదించడానికి కారణం ఏమిటని విచారించి చక్రవర్తి మరోసారి ఆయన క్రైస్తవం స్వీకరించేందుకు ప్రయత్నం చేశాడు. నేను ముమ్మాటికి స్వీకరించనని ఆయన ఖచ్చితంగా చెప్పి, "నావద్ద కేవలం ఒకే ప్రాణముంది, దాన్నే ఆ డేగిశలో పడవేస్తారు, నా ఒంటిపై ఉన్న రోమా లన్నింటికీ బదులుగా ప్రాణాలున్నా నేను దైవమార్గంలో వాటినన్నింటినీ ధారపోసేవాణ్ణి కదా అని రోదించాను" అన్నారు. చక్రవర్తికి ఎనలేని ఆగ్రహం కలిగించింది ఈ సమాధానం. ఆయన్ని ఖైదులో పడవేయించి అన్నపానాదులు ఇవ్వకుండా జేసి తరువాత పంది మాంసం, సారాయి ఆయన సమక్షంలో పెట్టడం జరిగింది. ఆయన దాన్ని ముట్టుకో నయినా లేదు.

చక్రవర్తి ఆయన్ని పిలిపించి భోజనం చేయలేదు ఎందుకు? అని ప్రశ్నించాడు, దానికి అబ్దుల్లా, "ఈ భోజనం నాకు ఇప్పటి గత్యంతరం లేని స్థితిలో ధర్మ సమ్మతమే అయినప్పటికీ నేను నిన్ను సంతోష పెట్టదలచలేదు"అన్నారు. అప్పుడు చక్రవర్తి బహుశా పరీక్షించడానికి, "నా తలను చుంబించి నట్లయితే నిన్ను విడుదల చేస్తాను" అని ప్రతిపాదించాడు. అప్పుడు ఆయన, "కేవలం నన్ను మాత్రమే కాదు, ముస్లిమ్ ఖైదీల నందరినీ విడుదల చేయాల"ని కోరారు. దీనికి అతను సరేనని సమ్మతించాడు. ఆ పైన మహనీయ అబ్దుల్లా, అతని శిరస్సున చుంబించారు. చక్రవర్తి ఆయన తోపాటు ఖైదీల నందరినీ విడుదల చేశాడు.


ఆ తరువాత ఆయన మహనీయ ఉమర్ ఫారూక్(ర) వద్దకు వెళ్లినప్పుడు ఆయన(ర) ఇలా నుడివారు, "ప్రతి ముస్లిమ్ వ్యక్తి అబ్దుల్లా బిన్ హుజైఫా శిరస్సును చుంబించడం తప్పనిసరి, మొట్టమొదట నేను మొదలెడతాను"అని ఆయన ముందుకు వచ్చి అబ్దుల్లా శిరస్సును ముద్దెట్టుకున్నారు. ✤



# సుల్తాన్ వరియన్ కున్నతు కుంజాహమ్మద్ హాజి

## (1883-1922)

43




**మలబారు** ప్రాంతం రైతుల హక్కులను హరిస్తూ, దాష్టికాలకు పాల్పడుతున్న భూస్వాములకు వ్యతిరేకంగా ఆరంభమయ్యి చివరకు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా రూపుమార్చుకుని జాతీయోద్యమంలో భాగమయిన మలబారు మోప్లాల పోరాటం నాయకుడు సుల్తాన్ వరియంకున్నత్ కుంజాహమ్మద్ హాజి. 1983లో ప్రస్తుత కేరళ రాష్ట్రం మలబార్ జిల్లా నెల్లికుత్ గ్రామంలో వరియంకున్నత్ మోహిదీన్‌కుట్టీ హాజి, పరవెట్టి కుంజయ్‌షా హజ్జుమ్మలకు జన్మించారు. ఆంగ్లేయుల ఆగ్రహానికి గురయ్యి అండమానుకు తరలించబడిన తండ్రి వరియంకున్నత్ మోహిదీన్‌కుట్టీ హాజి వారసత్వం పుణికిపుచ్చుకున్న కుంజాహమ్మద్ హాజి పలు భాషలు నేర్చుకోవడం మాత్రమే కాకుండా సాంప్రదాయక యుద్ధ విద్యలలో శిక్షణ గడించారు. 1896లో మంజేరి రైతాంగ పోరాటం ఆరంభం అయ్యాక పోరుబాటను ఎన్నుకున్న ఆయన 1914 వరకు వ్యాపార వ్యవహారాలలో గడిపారు. 1920లో తిరుంగాడిలో పోలీసులు, ఆంగ్ల సైన్యం జరిపిన భయానక కాల్పుల నేపథ్యంలో మలబారు మోప్లాలు సాయుధంగా తిరగబడ్డారు. ఆ తరువాత రగులుకున్న పోరాటానికి మౌల్వీ అలీ ముస్సల్సియార్ మార్గదర్శకంలో హాజి వరియంకున్నత్ కుంజాహమ్మద్ నాయకత్వం వహించారు. ఆ తిరుగుబాటుకు తట్టుకోలేక ఆంగ్లేయాధికారులు, పోలీసులు, సైన్యం పారిపోవడంతో మలప్పురం, మంచేసి తిరూర్, పండిక్కడ్, ఎర్నాడు, వల్లువనాడు, పొన్నాని తదితర ప్రాంతాలు ఆంగ్లేయుల పాలన నుండి స్వేచ్ఛను పొందాయి. ఆ ప్రాంతాలను స్వతంత్ర ప్రాంతాలుగా 1921 ఆగస్టు 24న హాజి వరియంకున్నత్ కుంజాహమ్మద్ ప్రకటించారు. ఆ ప్రాంతాలను స్వతంత్ర దేశంగా ప్రకటించి సైన్యాన్ని, ఇతర ఏర్పాట్లను చేసారు. ప్రజలు ఆయనను సుల్తాన్ అని సంబోధించసాగారు. ఆంగ్ల ప్రభుత్వ ఛాయలు కూడా కన్పించకుండా చర్యలు చేపట్టడంతో ఆగ్రహించిన ఆంగ్లేయాధికారులు భారీ సంఖ్యలో సైనిక దళాలను దింపి ప్రజలను ఊచకోత కోయసాగారు. మలబారు మోప్లా యోధుల కోసం, వారి నేతల కోసం వేటాడసాగారు. మలబారు మోప్లా అమాయక రైతాంగ కుటుంబాలు ఆంగ్లేయాధికారుల క్రౌర్యాన్ని తట్టుకోలేక పోయాయి. ఆంగ్లేయుల రాక్షసత్వం నుండి ప్రజానీకాన్ని రక్షించుకునేందుకు ప్రజలను మౌల్వీ అలీ ముస్సలియార్ లాంటి పెద్దలు అజ్ఞాతం నుండి బయటకు వచ్చి ఉరి శిక్షలకు గురయ్యారు. అటువంటి క్లిష్ట పరిస్థితులలో ఆంగ్లేయ సైన్యాలు, పోలీసులతో పోరాటాలు సాగిస్తూ వచ్చిన సుల్తాన్ హాజి వరియంకున్నత్ కుంజాహమ్మద్ చివరకు 1922 జనవరి ఐదున అరెస్టయ్యారు. ఆయనకు ఆంగ్లేయ సైనిక న్యాయస్థానం మరణ శిక్షను విధించింది. ఆ మరణశిక్ష అమలుకు అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా తన కళ్లకు గంతలు, చేతులు వెనక్కు విరిచి కట్టొద్దని, ఎదురు రొమ్ముకు గురిపెట్టి కాల్చమని ఆయన కోరారు. సుల్తాన్ వరియంకున్నత్ కుంజాహమ్మద్ హాజి కోరిన విధంగా ఆంగ్లేయాధికారులు 1922 జనవరి 30న మరణశిక్ష విధించారు. ❑



**9440241727**

బ్రిటిష్ పాలనను, దోపిడీని ఎదిరించిన భారతీయుల చరిత్రలో ప్రజల సమైక్యతే ప్రత్యేక లక్షణమని నిరూపించడం ధ్యేయంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ముస్లిం అమర వీరుల గురించి చరిత్రకారుడు, బహుగ్రంథకర్త **సయ్యద్ నశీర్ అహమ్మద్** రూపొందించిన ఆల్బమ్ 'చరితార్థులు' - 2 (తెలుగు) THE IMMORTALS- 2 (ఇంగ్లీషు) నుండి గీటురాయి పాఠకుల కోసం ప్రత్యేకం



# కేజ్రీవాల్ అరెస్టు తర్వాత వార్తల్లో కనిపించిన అన్నా పేరు

- ఉమైర్

అన్నా హజారే మరోసారి ముందుకు వచ్చారు. మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రీవాల్ తప్పు చేశాడు కాబట్టే అరెస్ట్ అయ్యారని అన్నారు. కేజ్రీవాల్ తప్పు చేశారో లేదో ఇంకా కోర్టు తేల్చలేదు. కాని అన్నా తేల్చేశారు. తనతో కలిసి పనిచేసి మద్యానికి వ్యతిరేకంగా మాట్లాడిన కేజ్రీవాల్.. లిక్కర్ పాలసీలు రూపొందించారని మండిపడ్డారు. తన స్వలాభం కోసం పాలసీలు చేశారు కాబట్టి ఈడీ అరెస్ట్ చేసిందని హజారే పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌తో కలిసి పని చేసినందుకు తాను సిగ్గుపడుతున్నానని అన్నారు.

జనలోక్ పాల్ కోసం 2011లో జరిగిన ఆందోళనలు చాలా మందికి గుర్తుండే ఉంటాయి. అప్పట్లో కాంగ్రెసు ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందంటూ జరిగిన ప్రదర్శనలు ఇప్పుడేమయ్యాయి? భారీ స్థాయిలో అవినీతిపై యుద్ధం చేస్తారని అందరూ ఆశించిన అన్నా హజారే ఆ తర్వాత మీడియాలో ఎక్కడా కనబడలేదు. పౌరసమాజం ఎన్నో ఆశలు పెట్టుకుంది. కాని ఆయన ఏమయ్యారు, ఆయన పోరాటంలో ఏం సాధించారన్నది ఆ తర్వాత ఎవరూ ఆలోచించనేలేదు. అప్పట్లో సాధారణ ఎన్నికలకు ముందు వినిపించిన అవినీతి వ్యతిరేక యుద్ధ నినాదాలు ఇప్పుడు ఎక్కడా వినిపించడం లేదు. ఎలక్టోరల్ బాండ్ల గురించి అన్నా మాట్లాడలేదు. 2014 తర్వాత వినిపించిన అవినీతి ఆరోపణల్లో దేని గురించీ ఆయన మాట్లాడిన దాఖలా లేదు. బీజేపీలో చేరిన ప్రతిపక్ష నేతలపై అవినీతి ఆరోపణలు అటకెక్కుతున్న చాలా సందర్భాల్లో కూడా ఆయన పెదవి విప్ప లేదు.

గతంలో ఒకసారి అన్నా హజారే గాంధీజయంతి రోజున రాజ్‌ఘాట్ వద్ద దర్శనమిచ్చారు. బహుశా మీడియాకు ఫోటోలు ఇవ్వడానికి కావచ్చు. పరిస్థితుల పట్ల తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఆయన కోరిన లోక్‌పాల్ ఏమయ్యిందో

ఎవరికీ తెలియదు. ఆయన కూడా పట్టించుకున్నట్లు కనబడడం లేదు. లోక్‌పాల్ వస్తే చాలు దేశంలో అవినీతి అంతరించిపోతుం దని ఇండియా ఎగనిస్ట్ కరప్షన్ ఉద్యమంలో పౌరసమాజం భావించింది. లోక్‌పాల్ మంత్రదండంలా పనిచేస్తుందను కున్నారు. కాని ఆ మంత్రదండమే మాయమైపోయింది.

ఇప్పుడు రాజకీయ ప్రాధాన్యతలు మారిపోయాయి. ఇప్పుడు మీడియా ప్రాధాన్యతలు కూడా మారిపోయాయి. అప్పట్లో అన్నా హజారేకు సాధారణ ఎన్నికల ముందు బ్రహ్మరథం పట్టిన పత్రికలు తర్వాత ఆయన చెప్పిన మాటలను లోపలి పేజీల్లో మామూలుగా వేశాయి.

అన్నాహజారే 2011లో అవినీతి వ్యతిరేకయుద్ధం చేశారని అందరూ అంటుంటారు. కాని నిజంగా ఆయనే ఆ యుద్ధాన్ని నడిపాడా? ఎన్ని రాజకీయ శక్తులు ఈ అవినీతి వ్యతిరేక యుద్ధాన్ని తమ స్వార్థానికి వాడుకున్నాయి. ఆయన ఉద్యమం నిజంగానే నిజాయితీపరులైన సగటు పౌరులందరినీ ఆకర్షించింది. రామ్ లీలా మైదానం జనసముద్రంతో పోటెత్తింది. మార్పు సాధ్యమేనని చాలా మంది నమ్మారు. నిజమే... మార్పు వచ్చింది. కాని ఎలాంటి మార్పు. అన్నా హజారే ఉద్యమం కేంద్ర ప్రభుత్వాన్ని మార్చడానికి తప్ప మరి దేనికి ఉపయోగ పడలేదు. అధికారం చేజిక్కించుకోవాలనుకునే పార్టీలు అన్న హజారే ఉద్యమాన్ని తమకు అనుకూలంగా వాడుకునే ప్రయ త్నాలు చేయడం వల్లనే ఆ ఉద్యమం ఆ స్థాయికి చేరుకుంది. పార్టీలు కోరుకున్న మార్పు వచ్చింది. కాని సగటు పౌరుడు కోరుకున్న మార్పు రాలేదు. ఆ మార్పు రాలేదన్న వాస్తవం అన్నా హజారేకు కూడా తెలుసు.

తన ఉద్యమంలో తనకు వెంట ఉంటారనుకున్న అనుచరులు మధ్యలో వదిలి వెళ్ళిపోయారన్న అసంతృప్తి ఆయనలో ఉంది. కిరణ్ బేడీ బిజెపిలో వెళ్ళింది. అరవింద్ కేజ్రీవాల్ తన సొంత పార్టీ పెట్టుకున్నాడు. కాని విచిత్రమేమంటే అన్నాహజారే తాను ప్రారంభించిన అవినీతి వ్యతిరేక యుద్ధం మౌలిక స్వభావం గురించి కూడా అవగాహన లేకుండా మిగిలిపోయారు. ఎందు కంటే ఇండియా ఎగనిస్ట్ కరప్షన్ వేదిక చాలా మందికి చాలా రకాలుగా ఉపయోగపడింది. రాజకీయ ఉద్దేశ్యాలున్న బాబాలు, కార్పోరేట్ సామ్రాజ్యాలు నిర్మించాలనుకున్న స్వాములు, స్వార్థ ప్రయోజనాలతో పనిచేసే స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వా లను పడగొట్టగలమనుకునే మీడియా మహరాజులు ఇలా చాలా మంది ఆ వేదికపై ఒక్కటికాగలిగారు. కార్పోరేట్ సహాయ సహకారాలు కూడా పుష్కలంగా లభించాయి. ప్లానింగ్ కోసం, ప్రచారం కోసం పనిచేసే నిపుణులు దొరికారు.

అన్నా హజారే ఒకసారి ఈ మొత్తం పరిణామాలను సమీక్షించుకుంటే ఆయనకు వాస్తవాలు బోధపడతాయి. 2014 తర్వాతి నుంచి ఆయన ఉద్యమంలో పాలుపంచు కున్న అనేకమంది నేడు రాజకీయాల్లో మెరిసిపో తున్నారు. కొందరి రాజకీయ ఉద్దేశ్యాలకు ఉద్యమం బాగా ఉపయోగపడింది. అంతేకాదు, బాబాలు గొప్ప పారిశ్రామికవేత్తలై పోయారు. వేలకోట్ల వ్యాపార సామ్రా జ్యాల యజమానులయ్యారు. ప్రభుత్వ సహాయ సహకారాలకు ధోకాలేదు. ప్రభుత్వ రక్షణ పూర్తిగా వారికి లభిస్తోంది. సుప్రీంకోర్టు కొరడా ఝుళిపించిన సంఘట నలు ఇప్పుడు మనం చూస్తున్నాం.

అన్నాహజారే ఉద్యమం నిస్సందేహంగా దేశంలో అవినీతికి వ్యతిరేకంగా గొప్ప ఉద్యమంగా ప్రజలను సమైక్యపరిచింది. కాని ఈ ఉద్యమం వల్ల ప్రజల్లో చెలరేగిన భావావేశాలను పూర్తిగా కొన్ని పార్టీలు వాడు కున్నాయి. అలా వాడుకున్న పార్టీల్లో ముఖ్యమైనది బీజేపీ. ఈ విషయం అన్నాహజారేకు కూడా బాగా తెలుసు. నిజానికి ఆయనకు కూడా అభ్యంతరం లేదనుకుంటాను. అందుకే ఆయనెప్పుడు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడ లేదు. రామ్ లీలా మైదానంలో ఉప్పొంగిన ప్రజా సముద్రాన్ని, భావావేశాల తుఫానులను కుహానా జాతీయ వాదంగా మలచడంలో స్వార్థశక్తులు విజయం సాధిం చాయి. అన్నాహజారేను వాడుకుని రాజకీయ ప్రయోజ నాలు సాధించుకున్నారన్నది ఆయనకు కూడా బాగా తెలుసు.

నిజానికి అన్నాహజారే ఉద్యమం తర్వాత ప్రజలు కోరుకున్న మార్పు రాలేదంటే అర్థం ప్రజలు మోసపోయా రనే కదా. దేశాన్ని అవినీతి రహితంగా ప్రక్షాళనం చేస్తా మని అధికారంలోకి వచ్చినవారి అవినీతి గాథలు కూడా తక్కువగా ముందుకు రావడం లేదు. పైగా ప్రజాసంక్షేమాన్ని పక్కన పెట్టి కార్పోరేట్లకు పెద్దపీట వేస్తున్న విధానాలు ప్రజల బతుకు దుర్భరం చేశాయి.

మరోకోణంతో ఆలోచిస్తే 2011లో అన్నాహజారే ఎదుర్కొంది యుపిఏ సర్కారును. నిజానికి ఆయన

సర్కారును ఎదుర్కో లేదు. సర్కారుపై విమర్శలతో తీవ్రమైన దాడి చేయడానికి ప్రయత్నించారు. ఆ దాడికి అవసరమైన ఆయుధాలు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు అందించాయి. అప్పుడు అధికారంలో ఉన్న మన్ మోహన్ సింగ్ ప్రభుత్వం చాలా మృదువుగా వ్యవహరించే ప్రభుత్వం. కాని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చెప్పే న్యూ ఇండియాలో ప్రభుత్వానికి అయిష్టమైన ఒక్క మాట చెప్పినా చాలు అధికార యంత్రాంగం నిర్దాక్షిణ్యంగా ఎలా వ్యవహరిస్తున్నదో అందరికీ బాగా తెలుసు.

ఏ ఉద్యమానికైనా వెన్నెముక మధ్యతరగతి. కాని ఇప్పుడున్న మధ్యతరగతి భద్ర జీవితాన్ని కోరుకుంటోంది. ఏ చిన్న అలజడి తలెత్తినా తమకు అవసరమైన భద్రత ఇచ్చే నాయకుడు ఎవరైనా సరే అతని పంచకు చేరడానికి సిద్ధంగా ఉంది. అన్నాహజారే ఉద్యమ కాలంలో అంతర్జాతీయంగా కూడా అరబ్ స్ప్రింగ్ ప్రభావం ఉందన్నది గమనించాలి. కాని ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కార్పోరేట్ రంగం లాభాలను పిండుకోవడంలో బిజీగా ఉంది.

అన్నాహజారే అవినీతి వ్యతిరేక యుద్ధం ప్రారంభించినప్పుడు మీడియా కూడా ఆయనకు పూర్తి మద్దతు ఇచ్చింది. అప్పట్లో మన్మోహన్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి మీడియాకు సంకోచం కాని భయం కానీ లేవు. కాని ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. మీడియా యాజమాన్యాలు లాభార్జనకు ఏ విధానం మంచిదో చాలా త్వరగా గుర్తిస్తాయి. నేడు ప్రభుత్వాన్ని విమర్శించి లాభాలను కోల్పోవడానికి గాని, వేధింపు చర్యలను భరించడానికి కాని మీడియా సిద్ధంగా లేదు. నిజం చెప్పాలంటే మీడియా ఇప్పుడు గోదీ మీడియాగా మారిపోయింది.

అన్నింటికి మించి ఇప్పుడు మధ్యతరగతి జాతీయవాదం గురించి తప్ప మరో విషయ మేదీ ఆలోచించే స్థితిలో లేదు. పాకిస్తాన్‌పై విమర్శించడం, చైనాను తెగనాడ్డం వంటివి వీరావేశంతో చేయడంలోనే బిజీగా ఉన్నారు. నోట్లరద్దు వల్ల దీర్ఘకాలిక ప్రయోజనాలుం టాయో లేదో తెలియదు కాని నోట్లరద్దు పై ఆలోచించడానికి కూడా సిద్ధంగా లేరు. పగలంతా పని, కార్యాలయాల్లోనో, మరో ఆఫీసులోనో లేకపోతే పొలాల్లోనో ఎక్కడైతేనేం పగలు పని, సాయంత్రం ఇంటికి రాగానే టీ.వీ.లో చూపించే వాడి వేడి చర్చలు. ఆ తర్వాత వరుసగా వచ్చే సీరియళ్ళు ఇక ఆలోచించడానికి, వార్తలు నిజమో కాదో బేరీజు వేసుకోడా నికి తీరికలేని యాంత్రిక జీవనం సామాన్యమైపోయింది. నెమ్మదిగా మేధోపరమైన పతనం చోటు చేసుకుంటోంది. ఎవరు దేశభక్తులో, ఎవరు దేశద్రోహులో చెప్పేవారు చెబుతు న్నారు. నమ్మేవాళ్ళు నమ్మేస్తున్నారు. ప్రధాని స్వయంగా తనను నమ్మమన్నారు, 50 రోజుల సమయమివ్వండి అన్నారు. యాభై రోజులు ఎప్పుడో గడిచిపోయాయి. కాని సాధించింది ఏమిటో ఆయన చెప్పలేదు. అడిగే తీరిక కూడా ఎవరికీ లేదు. మోసపోయామన్నది కూడా గుర్తించలేని ఒక స్తబ్ధత చోటు చేసుకుంది. ప్రతి వారం మనసులో మాటలు కబుర్లు ముచ్చట్లు వింటూ ప్రజలు గడిపేస్తున్నారు. ప్రభుత్వం చెబుతూ గడిపేస్తోంది.

కాని ఈ స్తబ్ధతలో బండరాయిలా అప్పుడెప్పుడో యశ్వంత్ సిన్హా వ్యాఖ్యలు వచ్చి పడ్డాయి. ఆయనకు తగిన జవాబివ్వ వలసిన ప్రభుత్వంలోని పెద్దలు అపహాస్యమే జవాబు అనుకున్నారు. ఈ అపహాస్యాన్ని, చిల్లర వ్యాఖ్యలను విని ఊరుకునే వాతావరణమే నేడు అలుముకుని ఉంది. ఈ నేపథ్యంలో అన్నాహజారే మరోసారి అవినీతి వ్యతిరేక ఉద్యమం అని అప్పుడెప్పుడో ఒకసారి అన్నారు. కాని ఆ అవినీతి వ్యతిరేక యుద్ధం ఆయన ప్రారంభించనూ లేదు. దాని ఊసు తర్వాత వినిపించనూ లేదు. ఏది ఏమైనా ఇప్పుడు మరోసారి కేజ్రీవాల్ అరెస్టు తర్వాత అన్నా తన తీర్పు వినిపించేశారు.

అవినీతి వ్యతిరేక యుద్ధం పేరుతో దేశంలో రాజకీయంగా పెనుమార్పులు వచ్చాయి. నిజంగా ఈ మార్పులు అవినీతిని అంతం చేయడానికి వచ్చాయా? లేక అవినీతి వ్యతిరేక యుద్ధం అప్పట్లో వేరే ఎజెండాతో నడిచిందా? ఈ ప్రశ్నలపై ఆలోచించడం దేశశ్రేయం కోరే వారందరు చేయవలసిన పని. ✤

దళితుల, మహిళల ఆశల నిధి
అంబుల పొది
సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక




# వేసవి ప్రతాపం ఆహార భద్రతపై ప్రభావం

- రఫీక్

**భారతదేశ** 18వ లోక్‌సభకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. దేశంలో ఏడు దశల్లో ఓటింగ్ ప్రక్రియ జరగనుంది. అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండే వేసవిలో ఈసారి ఎన్నికలు జరగనున్నాయి. ఎల్‌నినో ఎఫెక్ట్ ఈ ఏడాదీ దక్షిణాది రాష్ట్రాలను వేడిగాలులతో ఉక్కిరిబిక్కిరి చేయబోతోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల నిర్వహణకు దేశం సిద్ధమవుతున్న ఈ తరుణంలో ఎండలు ప్రభావం చూపించే అవకాశం ఉంది.

ఒరిస్సా హీట్ వేవ్ 1998ని కిల్లర్ హీట్ వేవ్ అని పిలిచారు. దాదాపు 2,500 మంది మరణించారు. ఉష్ణోగ్రతలు 49.5 సెల్సియస్ దాటాయి. ఆంధ్రా హీట్ వేవ్ 2002లో దాదాపు వెయ్యి మంది మరణించారు. 2015లో ఇండియన్ హీట్ వేవ్ 1735 మందిని పొట్టనపెట్టుకుంది.

వాతావరణ మార్పుల దుష్పరిణామాలు చాలా కాలం తర్వాత ఎప్పుడో కనబడవచ్చని తాపీగా కూర్చునే పరిస్థితి ఇప్పుడు లేదు. భారత వాతావరణ శాఖ ప్రకారం వార్షిక ఉష్ణోగ్రతలు 1901 నుంచి 2018 మధ్య కాలంలో 0.6 డిగ్రీల సెల్సియస్ పెరిగాయి. ఈ శతాబ్దకాలంలో అత్యంత వేడిగా గడిచిన 11 సంవత్సరాలు గత 15 సంవత్సారాల కాలంలోనే ఉన్నాయి. 2018 అత్యంత వేడిగా గడిచిన సంవత్సరంగా నమోదైంది.

భూతాపం పెరుగుతున్న సూచనలు స్పష్టంగా ఉన్నాయి. కర్బన ఉద్గరాల సమస్య మరింత జటిలమవుతోంది. 2100 నాటికి ప్రపంచంలో ఉష్ణోగ్రతలు 3 నుంచి 5 డిగ్రీలు పెరగవచ్చని అంచనా. భౌగోళికంగా భారతదేశం ఉన్న ప్రాంతం

వేడి ప్రాంతం కాబట్టి భూతాపం పెరిగితే ఈ సమస్య మనకు ఎక్కువగా ఉంటుంది. పైగా ఇక్కడ తలసరి ఆదాయం కూడా తక్కువ.

వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం, ఆహారఉత్పత్తి దెబ్బతింటాయి. ఒక అంచనా ప్రకారం ప్రధాన పంటల ఫలసాయం తగ్గిపోతుంది. దాదాపు 25 శాతం దిగుబడి తగ్గవచ్చని తెలుస్తోంది. రానున్న సంవత్సరాల్లో ఆహార భద్రతకు ప్రమాదాలున్నాయని, జనాభా పెరుగుదల, వాతావరణ మార్పుల వల్ల ఈ పరిస్థితి తలెత్తవచ్చని ఇంటర్ గవర్నమెంటల్ పానెల్ ఆన్ క్లయిమేట్ ఛేంజ్ నివేదిక తెలియజేస్తోంది. ప్రపంచ జనాభా ప్రస్తుతం 770 కోట్లు. 2030 నాటికి ఈ జనాభా 850 కోట్లు కావచ్చు. 2050 నాటికి 970 కోట్ల మంది భూగోళంపై నివసిస్తుంటారు. ఐక్యరాజ్య సమితి గణాంకాల ప్రకారం భారత జనాభా కూడా 2030 నాటికి 150 కోట్లకు చేరుకుంటుంది. 2050 నాటికి 164 కోట్లకు చేరుకుంటుంది.

జనాభాకు ఆహారభద్రత, పోషకాహారం అందించడానికి పటిష్టమైన పథకాలు అవసరం. ఉష్ణోగ్రతలు పెరగడం, అతివృష్టి వంటివి వ్యవసాయాన్ని దెబ్బతీస్తాయి. నేల సారాన్ని కూడా దెబ్బతీస్తాయి. సాగునీరు లభించదు. పురుగుల బెడద ఎక్కువవుతుంది. దిగుబడి పడిపోతుంది. పశుపోషణపై కూడా ప్రభావం పడుతుంది. చేపల పెంపకం కూడా దెబ్బతింటుంది.

వాతావరణ మార్పుల సమస్యను పరిష్కరించేది సైన్సు మాత్రమే. 2011లో కేంద్ర వ్యవసాయ శాఖ వాతావరణ మార్పుల వల్ల పడే ప్రభావాన్ని తగ్గించడంపై దృష్టిపెట్టి పరిశోధనలను ప్రోత్సహించింది. వాతావరణాన్ని తట్టుకునే వినూత్న వ్యవసాయ పద్ధతులను ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రిసెర్చ్ ప్రారంభించింది. వాతావరణ మార్పుల్లో అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేయడం, దిగుబడి పెంచడం, పశుపోషణ, చేపల పెంపకాలపై పడే ప్రభావాన్ని కూడా తగ్గించడం తదితర లక్ష్యాలతో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ దేశవ్యాప్తంగా ఏడు ప్రధాన సంస్థల్లో ఈ పరిశోధనకు పూనుకుంది. దేశంలో దాదాపు 151 వాతావరణ మార్పులకు గురయ్యే జిల్లాలను కూడా గుర్తించారు. బహుశా ఈ వివరాలేవీ మన రాజకీయ నేతలు పట్టించుకోవడం లేదు.

పంటలపై పడే ప్రభావాన్ని తెలుసుకునే పరిశోధనలు జరిగాయి. 2020, 2050, 2080 సంవత్సరాల్లో వాతావరణం ఎలా ఉంటుందన్న లెక్కల ఆధారంగా అలాంటి పరిస్థితుల్లో వ్యవసాయంపై పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనల్లో తేలిందేమిటంటే సాగునీరు ఉన్న ప్రాంతాల్లో వరి దిగుబడి 2050 నాటికి 7శాతం తగ్గవచ్చు. 2080 నాటికి 10 శాతం తగ్గవచ్చు. మొక్కజొన్న దిగుబడి ఖరీఫ్‌లోని సాగునేలల్లో 2020 నాటికి 18 శాతం తగ్గవచ్చు.

2018-19 సంవత్సరంలో కూడా అనావృష్టి కారణంగా మొక్కజొన్న పండించే ప్రాంతాల్లో దిగుబడి దెబ్బతింది. అయితే జులై, అగస్టు నెలల్లో కురిసిన వర్షాల వల్ల వచ్చే సంవత్సరం ఇలాంటి పరిస్థితి ఉండకపోవచ్చు.

నేషనల్ డైరీ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ కర్నాల్‌లో ఉంది. ఇక్కడ జరిగిన పరిశోధనల్లో తేలిందేమిటంటే, ఉష్ణోగ్రత పెరిగితే ఆవుల్లో, గేదెల్లో పునరుత్పాదక శక్తి తగ్గిపోతోంది. అలాగే సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ అధ్యయనంలో తెలిసిందేమిటంటే, తూర్పు కోస్తా తీరాల్లోని చేపల జాతులు వాతావరణ మార్పుల వల్ల ఎక్కువగా ప్రభావితమవుతున్నాయి. పశ్చిమ కోస్తా తీరాల్లో అంతగా ఈ ప్రభావం లేదు. వాతావరణ మార్పులు సముద్రంలో ప్రవాహాలను ప్రభావితం చేస్తాయి. సముద్రజలాల ఆమ్ల స్వభావాన్ని, ఉష్ణోగ్రతను, ఆహార లభ్యతను ప్రభావితం చేస్తాయి. ఇవన్నీ చేపల ఉత్పత్తిపై ప్రభావం వేస్తాయి.

గంగాసింధూ మైదానంలో వరి, గోధుమ పంటలు, పశ్చిమ బెంగాల్లో జొన్న, ఆలుగడ్డల పంటలు, దక్షిణాది ప్రాంతాల్లో జొన్న, ఆలుగడ్డలు, మొక్క జొన్న పంటల దిగుబడి తగ్గిపోవచ్చు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో సోయాబిన్, వేరుశనగ, ఆలుగడ్డల దిగుబడి కూడా తగ్గుతుందని తెలుస్తోంది. ఉత్తర భారత దేశంలో పత్తి

దిగుబడి కూడా పడిపోవచ్చు. అయితే హిమా చల్ ప్రదేశ్‌లో యాపిల్ దిగుబడి పెరగవచ్చని తెలుస్తోంది.

వ్యవసాయంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించ డానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. వేడిని, కరువు పరిస్థితులను తట్టుకునే గోధుమ, పప్పుధాన్యాల విత్తనాలు అభివృద్ధి చేసే ప్రయత్నాలు ప్రారంభించింది. అలాగే వరదలను తట్టుకునే వరి విత్తనాలు అభివృద్ధి చేసే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. శాస్త్రవేత్తలు కొత్త వంగడాలను కనిపెట్టడానికి కష్టపడి పనిచేస్తున్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే ఆహారధాన్యాలను తయారు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సహభాగీధాన్ అలాంటి ఒక వరి వంగడం. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ, మన దేశానికి చెందిన భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ కలిసి తయారు చేసిన వరి వంగడమిది. దీన్ని 2010లో మార్కెట్‌లో విడుదల చేశారు. అప్పటి నుంచి ఈ వరి వంగడం చాలా విజయవంతమైన పరిశోధనగా రుజువయ్యింది. కరువు పరిస్థితులు ఏర్పడే తూర్పు భారత ప్రాంతాల్లో దీనివల్ల మంచి ఫలితాలు లభించాయి. కేవలం 105 రోజుల్లోనే కోతకు వస్తుంది. ఇతర వరిరకాలు కోతకు రావాలంటే 120 నుంచి 150 రోజులు పడుతుంది. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ వరదలను తట్టుకునే వరివంగడాన్ని సృష్టించే ప్రయత్నాల్లో ఉంది. 15 రోజుల పాటు నీట మునిగి ఉన్నప్పటికీ తట్టుకునే వరిని తయారు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. ఒడిశా, శ్రీలంకల్లోని వరి రకాల్లో ఇలాంటి జన్యువు వున్నట్లు గుర్తించారు. జన్యు మార్పిడి వంగడాల పట్ల సామాజిక కార్యకర్తలు అభ్యంతరాలు చెబుతున్నప్పటికీ వరద బాధిత ప్రాంతాల్లోని రైతులకు ఇవి ఎంతో ఊరటనిస్తాయి.

వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయంపై పరిశోధనలు జరుగుతున్నాయి. వాతావరణ మార్పులు రైతులను కోలుకోలేని దెబ్బ తీసేవరకు ప్రభుత్వాలు వేచి ఉండడం మంచిది కాదు. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షపాతం తగ్గిపోతోంది. ఈ సూచనలను వెంటనే గుర్తించవలసిన అవసరం ఉంది. మోడీ ప్రభుత్వం గొప్ప మెజారిటీతో అధికారంలోకి వచ్చినప్పటికీ భారత వ్యవసాయ రంగానికి దశదిశ నిర్దేశించే గట్టి చర్యలేవీ చేపట్టలేదు. ఆర్థిక మాంద్యం గురించి కనబడుతున్న ఆందోళన వ్యవసాయ సమస్యల విషయంలో కనబడడం లేదు. ✤


## చందాదారులకు విజ్ఞప్తి

చాలామంది పాఠకులు తమ చందా సొమ్మును బ్యాంక్ ఆన్‌లైన్ ద్వారా చెల్లిస్తున్నారు. ఇలా చందా చెల్లించిన వారు తమ పూర్తి అడ్రసు, ఫోన్ నెంబరు లేదా సెల్ నెంబరుతో సహా ఉత్తరం ద్వారా గానీ లేదా ఫోన్ ద్వారా గానీ తెలియజేయాలని మనవి.

**వివరాలకు ఈ నెంబరుకు ఫోన్ చేయండి అబ్దుల్ జలీల్: 9704317015**

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపినవారు ఈ నెంబరుకు **Screen Shot** పంపి **9989903850** ఫోన్ చేయండి.

**Geeturai Weekly**
**Account No:1042789768**
Bank: **Central Bank of India**
Noorkhan Bazar Branch,
**IFSC Code. CBIN0282407**
**Hyderabad- 500 002, Telangana**

Office Address: **Geeturai Weekly**
**Sandesha Bhavanam, Lakkadkot, Chatta Bazar**
**Hyderabad-02. Email:geeturaiweekly@gmail.com**

అపార కృపాశీలుడు పరమ కరుణామయుడు అల్లాహ్ పేరుతో

తఫ్‌హీముల్ ఖుర్‌ఆన్: మౌలానా సయ్యిద్ అబుల్ ఆలా మౌదూది ఖుర్‌ఆన్ అవగాహనం: ఎస్.ఎమ్. మలిక్

89 ఆయత్‌లు

# 43. అజ్ జుఖ్రుఫ్

8 మరి మేమేమో వీరికన్నా ఎన్నోరెట్లు బలశాలురయిన జనుల్ని సంహరించాము. వెనుకటి జాతుల ఉదాహరణలు గతించాయి.[6]

9–10 నీవు వీరిని అడిగితే, భూమీ ఆకాశాలను ఎవరు పుట్టించాడు అని, వీరే స్వయంగా చెబుతారు, వీటిని ఆ మహాబలోపేతుడు, జ్ఞానసంపన్నుడయిన వాడే పుట్టించాడు అని. ఆయనే కదా మీకొరకు భూమిని ఊయలగా చేశాడు.[7] ఇందులో మీ కోసమని బాటలు రూపొందించాడు,[8] మీరు మీ గమ్యాన్ని చేరే దారిని పొందాలని.

6. అంటే, కొందరు ప్రత్యేక వ్యక్తులు చేసిన అనౌచిత్యానికి ఫలితంగా పూర్తి మానవాళిని దైవదౌత్యం, దైవగ్రంథాల మార్గ బోధన నుండి వంచితులు చేయడం అన్నది ఎన్నడూ జరగలేదు. వాస్తవానికి దీని ఫలితం నిత్యం ఒక్కటే, ఎవరయితే మిథ్యారాధన మత్తులో, తమ శక్తి పొగరులో కన్నూమిన్నూ కానక, ప్రవక్తలను ఆటపట్టించ దాన్ని మానుకోలేదో వారిని చివరికి సర్వనాశనం చేసివేయడం జరిగింది. తరువాత అల్లాహ్ ఆగ్రహం విరుచుకుపడినప్పుడు, ఏ బలం ఆధారంగా ఈ కురైష్ చిన్నా చితక నాయకులు నీలుగుతున్నారో, దానికన్నా వేల వంతుల బలంగల వారు సయితం దోమల్లా, క్రిముల్లా నులిమివేయబడ్డారు.

7. ఇతర చోట్లనయితే భూమిని చదునయిన నేలగా అభివర్ణించడం జరిగింది. కాని ఇక్కడ దీనికి ఊయల అనే పదం ప్రయోగించడం జరిగింది. అంటే ఏ విధంగానయితే ఒక శిశువు తన ఊయలలో సుఖంగా పరుండి ఉంటాడో అదేవిధంగా ఈ మహోన్నత గోళాన్ని మీ కొరకు అటువంటి విశ్రామ స్థలిగా ఏర్పరిచాడు, అది వాతావరణంలో తేలియాడుతూ ఉంది. అది ఒక్క గంటకు వెయ్యి మైళ్ళ వేగంతో తన కేంద్రం ఆధారంగా పరిభ్రమిస్తూ ఉంది. అది గంటకు 66600 మైళ్ళ వేగంతో పయనిస్తూ సాగుతోంది. దాని కడుపు నిండా నిప్పు, నిండుగా అగ్ని ఉంది, అది రాళ్ళను సయితం కరిగించి వేస్తుంది. జ్వాలా ముఖి రూపంలో లావా పెల్లుబికి అప్పుడప్పుడు మీకు దాని మహత్తును సయితం దర్శింపచేస్తుంది. అయినప్పటికీ మీ సృష్టికర్త భూమిని ఎంతో నెమ్మది నెలవుగా చేశాడు, మీరు సుఖంగా దానిపైనే పడుకుని నిద్రపోతారు, మీకు ఏ కాస్త కుదుపు కూడా తగలదు. మీరు దాని మీదనే నివసిస్తున్నారు, ఈ గోళం నిరాధారంగానే తేలియాడుతోందనీ మీరూ దానిపైన తలక్రిందుగానే తేలియాడుచున్నారనీ మీకు అనుభూతి కూడా కలగదు. మీరు హాయిగా దాని మీద సంచరిస్తూ ఉంటారు కాని మీకు ఏమాత్రం స్ఫురించదు, మీరు తుపాకి గుండు కన్నా వేగంగా ఉరుకుతున్న బండిలో కెక్కి పయనిస్తున్నారని. ఎటువంటి జంకు లేకుండా దాన్ని త్రవ్వు తారు. దాని రొమ్మును చీల్చుతారు, రకరకాలుగా దాన్ని మోది, బాది, దాన్నుండి తమ ఉపాధిని పొందుతారు. వాస్తవానికి అది కాస్త సాధారణంగా పులకించినా అప్పుడప్పుడు అది భూకంపం రూపంలో వచ్చి మీకు హెచ్చరిస్తూ ఉంటుంది, ఇది ఎంత భయంకర దయ్యమో! దాన్ని అల్లాహ్ మీకు అధీనం చేసి పెట్టాడు. (మరిన్ని వివరాలకు చూడండి, ఖుర్‌ఆన్ అవగాహనం .... *(సం.5, అన్ నమ్ల్ : పాద సూచిక 74).*

8. కొండల మధ్యన కనుమలు, కొండ ప్రాంతాల్లోనూ మైదానాల్లోనూ నదులు అల్లాహ్ నేలపైన నిర్మించిన ప్రకృతి దారులు. మనిషి వీటి సహాయంతోటే భూగోళంలో వ్యాపించాడు. కొండల దొంతరల్ని ఎటువంటి అంతరాలు లేకుండా పూర్తిగా గట్టి గోడల ఆకారంలో నిలబెట్టి ఉన్నట్లయితే, భూమిపైన ఎక్కడా నదులు, కాలువలు, సెలయేళ్లు లేకపోతే మనిషి పుట్టినచోటనే బందీగా ఉండిపోయేవాడు. అంతేకాక దేవుడు మరింత అనుగ్రహంతో భూమినంతా ఒకేలా చేసి వదల్లేదు. అందులో రకరకాల విశేష చిహ్నాలు (Land Marks) నిలబెట్టాడు. వీటి ఆధారంగానే మనిషి విభిన్న ప్రాంతాలను గుర్తుపడతాడు. ఒక ప్రాంతానికీ మరో ప్రాంతానికీ గల వ్యత్యాసాన్ని గుర్తిస్తాడు. ఇది ఈ రెండవ మార్గం దీని ద్వారా మనిషికి భువిలో కదలాడటం సంచరించడం సులభతరమయింది. ఈ వరప్రసాదంలోని విలువ మనిషి తెలుసుకోవాలంటే అతను ఏదయినా అంతులేని అడ్డులేని ఎడారిలో పోవడం తటస్థించాలి. అక్కడ వందలాది మైళ్ళ వరకు భూమి ఎటువంటి ప్రత్యేక చిహ్నాలు లేకుండానే ఉంటుంది. మనిషికి తాను ఎక్కడి నుండి ఎక్కడికి చేరినదీ, ముమ్మందు ఎటు వెళ్ళవలసినదీ అర్థమే కాదు.

## అధ్యాయం : 50

## హజ్రత్ అబూ తల్హా(రజి) గొప్పతనం[1]

**447)** హజ్రత్ అనస్(రజి) కథనం: ఉహుద్ యుద్ధ సందర్భంగా ప్రవక్త సహచరులు దైవప్రవక్త (స) దగ్గరి నుండి అటూ ఇటూ చెల్లాచెదురయిన సమయంలో అబూ తల్హా (రజి) తన డాలుతో దైవప్రవక్త(స)ను రక్షిస్తూ నిలబడ్డారు. హజ్రత్ అబూ తల్హా (రజి) విలువిద్యలో నిపుణులు. చాలా వేగంగా బాణం ప్రయోగించేవారు. ఆ రోజు ఆయన చేతిలో రెండో మూడో ధనుస్సులు విరిగిపోయాయి. ఆ సమయంలో ఎవరయినా ఒక ముస్లిం తన అంబుల పొదితో సహా అటువైపు నుంచి వెళుతుంటే, "నీ బాణాలను అబూ తల్హా ముందు పడవెయ్యి" అని దైవ ప్రవక్త(స) అనేవారు. యుద్ధరంగంలో పరిస్థితుల స్వరూపాన్ని వీక్షించేందుకు దైవ ప్రవక్త(స) తల ఎత్తినప్పుడు, 'యా రసూలల్లాహ్! నా తల్లి దండ్రులు మీకు అర్పితం. దయచేసి తలెత్తి చూడకండి. ఎటువైపు నుండి అయినా బాణం వచ్చి మీకు గుచ్చుకునే ప్రమాదం ఉంది' అని చెప్పేవారు. నా ఛాతీ దైవప్రవక్త(స) ఛాతీకి డాలుగా మారింది. నేను ఆయిషా బిన్తె అబీబక్ర్‌ను, ఉమ్మె సులైమ్(అబూ తల్హా భార్య)ను చూశాను. వారిద్దరూ తమ ఇజారును పైకెత్తి (యోధుల) సేవలో నిమగ్నులయ్యారు. వారు వడివడిగా నీళ్ళ తిత్తుల్లో నీరు తెచ్చి ముస్లిం యోధులకు నీరు త్రాపసాగారు. మళ్ళీ తిరిగి వెళ్ళి మళ్ళీ నీరు తెచ్చి క్షతగాత్రుల దాహం తీర్చేవారు. ఆ రోజు అబూ తల్హా (రజి) నుండి రెండు లేక మూడు సార్లు ఖడ్గాలు చేజారి క్రింద పడ్డాయి.[1]

## అధ్యాయం : 51

## అబ్దుల్లాహ్ బిన్ సలామ్(రజి) విశిష్టత[1]

**448) ఆమిర్ బిన్ సాద్ బిన్ అబీ వక్కాస్‌తో ఆయన తండ్రి సాద్ బిన్ అబీ వక్కాస్(రజి) చెప్పారు: నేలపై నడయాడే ఫలానా వ్యక్తి స్వర్గవాసి అని ప్రవక్త మహనీయులు (సఅసమ్) చెప్పగా నేను వినలేదు. కాని అబ్దుల్లాహ్ బిన్ సలామ్(రజి) విషయంలో మాత్రం ఆయన(స), "అతను స్వర్గవాసి" అని అన్నారు. "ఇస్రాయీల్ సంతతికి చెందిన ఒక సాక్షి ఇలాంటి సాక్ష్యాన్ని కూడా ఇచ్చి..." (అల్ అహ్ఖాఫ్: 10) అనే ఆయత్ ఈయన గురించే అవతరించింది. – ఆయత్ అవతరణ సంగతిని మాలిక్ తన తరఫున చెప్పారా లేక అది హదీసులో ఉందా! అన్నది తనకు తెలియదని అబ్దుల్లాహ్ బిన్ యూసుఫ్ చెప్పారు.**

50-1. అన్సార్ సహాబి. అసలు పేరు జైద్ బిన్ సహ్ల్ బిన్ అస్వద్ (రజి). ఖజ్రజ్ తెగకు చెందినవారు. హజ్రత్ అనస్(రజి) తల్లి ఉమ్మె సులైమ్‌ను వివాహమాడారు. హిజ్రీ 30లో మరణించారు.

447-1. హజ్రత్ అబూ తల్హా (రజి) సుప్రసిద్ధ అన్సార్ సహాబి. గొప్ప యోధుడు. ఉహుద్ యుద్ధ సందర్భంగా దైవప్రవక్త (స)కు రక్షా కవచంగా నిలిచిన ఇద్దరు ముగ్గురు వీరులలో ఈయన ఒకరు. ఆ రోజు దైవప్రవక్త(స) సేవకునిగా ఆయన చేసిన వీరోచిత పోరాటం ప్రళయ దినం వరకూ చిరస్మరణీయంగా ఉండిపోతుంది. అలాగే ఉహుద్ యుద్ధ సందర్భంగా హజ్రత్ ఆయిషా, ఉమ్మె సులైమ్ క్షతగాత్రులకు చేసిన సేవలు కూడా సదా గుర్తుండిపోతాయి.

51-1. పూర్వాశ్రమంలో యూదు మతస్థులు. బనూ ఖైనుఖా తెగకు చెందినవారు. గొప్ప విద్వాంసులు. హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలామ్) సంతతికి చెందినవారు. ఇస్లాంకు పూర్వం ఈయన పేరు హుసైన్. ఇస్లాం స్వీకరించిన మీదట దైవ ప్రవక్త(స) ఈయనకు అబ్దుల్లాహ్ అనే పేరు పెట్టారు. హిజ్రీ 43లో మరణించారు.




**నిపుణుల** అభిప్రాయం ప్రకారం వేసవికాలంలో మన శరీరాలు పెరిగిన ఉష్ణోగ్రతలకు అలవాటు పడతాయి. వేసవి కాలంలో 24 డిగ్రీలు కాదు, 28 డిగ్రీల వద్ద ఏ.సి. పని చేయడం మంచిది. చలికాలంలో 23 డిగ్రీల వద్ద పనిచేసేలా సెట్ చేసుకోవడం మంచిదంటారు. సాధారణంగా ఏ.సి. ఆన్ చేసినప్పుడు అంతకు ముందు ఏ టెంపరేచర్ వద్ద ఆఫ్ అయ్యిందో అదే టెంపరేచర్ వద్ద ఆన్ అవుతుంది. డిఫాల్ట్ 24 డిగ్రీలుగా సెట్ చేసి ఉంటే ఏ.సి. ఎప్పుడు ఆన్ చేసినా 24 డిగ్రీల టెంపరేచర్‌తో ఆన్ అవుతుంది. కావాలనుకుంటే దాన్ని మార్చుకోవచ్చు.

ఏ.సి. టెంపరేచర్ 16 డిగ్రీలు సెట్ చేసినంత మాత్రాన రూములో టెంపరేచర్ 16 డిగ్రీలకు పడిపోదు. రూమ్ టెంపరేచర్ 16 డిగ్రీలకు వచ్చేవరకు ఏ.సి. పనిచేస్తుంది. కాని ఆ తర్వాత టెంపరేచర్ కొద్దిగా పెరిగినా వెంటనే ఏ.సి. ఆన్ అవుతుంది. దానివల్ల జరిగేదేమంటే ఏ.సి. ఎక్కువ సేపు పనిచేయవలసి వస్తుంది. అదే 24 డిగ్రీల వద్ద సెట్ చేస్తే రూమ్ టెంపరేచర్ 24 డిగ్రీలకు రావడం త్వరగా జరుగుతుంది కాబట్టి ఏ.సి.కి పని తగ్గుతుంది. సాధారణంగా మనిషి శరీర ఉష్ణోగ్రత 36 నుంచి 37 డిగ్రీల మధ్య ఉంటుంది. కాబట్టి 24 డిగ్రీల వద్ద సెట్ చేయడమే మంచిది. సాధారణంగా భారతదేశంలో అత్యధికంగా ఉపయోగించే ఏ.సీ.లు 1.5 టన్నుల సామర్థ్యం ఉన్నవి. ఈ ఏ.సి. సాధారణంగా గంటకు ఒక యూనిట్ తీసుకుంటుంది. 0.98 కిలోల కార్బన్ డయాక్సయిడ్ విడుదల చేస్తుంది. సాధారణంగా 8 నుంచి 10 గంటల వరకు ఏ.సి. పని చేస్తుంది. అంటే దాదాపు 10 కిలోల కార్బన్ డయాక్సయిడ్ రోజుకు విడుదల చేస్తుంది. పర్యావరణ మార్పులకు ముఖ్యమైన కారణం ఈ కార్బన్ డయాక్సయిడ్. ఏ.సి. 24 డిగ్రీల వద్ద పనిచేస్తే రోజుకు కనీసం సగం యూనిట్ ఆదా చేయవచ్చు. దీనివల్ల ఆర్థికభారం తగ్గుతుంది. కార్బన్ డయాక్సయిడ్ కూడా తగ్గుతుంది. బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వే ప్రకారం దేశంలో మొత్తం ఎనిమిది కోట్ల టన్నుల ఏ.సి.లున్నాయి. 2030 నాటికి ఇది 25 కోట్ల టన్నులకు పెరగవచ్చు. ప్రజలు కనుక తోడ్పాటు అందిస్తే ఏటా 2000 కోట్ల యూనిట్ల విద్యుచ్ఛక్తి ఆదా చేయవచ్చు. అయితే ఎయిర్ పోర్టులు, హోటళ్ళు, రైళ్ళ వంటి జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో 24 డిగ్రీలకు ఏ.సి. తగ్గించడం మంచిది కాదని, జన సమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లో శరీర ఉష్ణోగ్రతల వల్ల మరింత తక్కువ ఉష్ణోగ్రత వద్ద ఏ.సి. పనిచేయడం అవసరమని నిపుణుల అభిప్రాయం. ప్రస్తుతం రాజధాని, శతాబ్ధి వంటి రైళ్ళలో ఏ.సి.లు ఎలా పని చేస్తాయంటే చలేస్తుంది. కప్పుకోడానికి బ్లాంకెటు కూడా రైల్వే శాఖ ఇస్తుంది. ఇదో విచిత్రం. ఇండ్లల్లో కూడా ఇలాగే చేస్తుంటారు. ఏ.సి. 16 డిగ్రీల వద్ద పనిచేస్తుంటుంది. దుప్పట్లు కప్పుకుని పడుకుంటారు.

ప్రపంచంలో కార్బన్ వాయువులు విడుదల చేసే దేశాల్లో భారతదేశం నాలుగవ స్థానంలో ఉంది. పారిస్ ఒప్పందంపై సంతకం చేశాం. ఆ లక్ష్యాలను సాధించాలంటే చాలా కష్టపడవలసి ఉంది. ఆ ఒప్పందం ప్రకారం 2030 నాటికి గ్రీన్ హౌస్ వాయువులను 33 నుంచి 35 శాతానికి తగ్గించాలి. కాని ఇండియా వంటి వేడిదేశాల్లో ఏ.సి.లేకుండా పని జరగదు. ప్రస్తుతం దేశంలో కేవలం 5 శాతం ఇండ్లలోనే ఏ.సి.లున్నాయి, కాని త్వరలోనే ఏ.సి.ల సంఖ్య చాలా పెరుగుతుందని, ఇప్పుడు ఏ.సి.లగ్జరీ కాదు అవసరంగా మారిపోయిందని తెలుస్తోంది. కాబట్టి గ్రీన్ హౌస్ వాయువులను తగ్గించడం కాదు కనీసం పెరక్కుండా చూడడం కష్టమయ్యే పరిస్థితి.

ఎయిర్ కండీషనింగ్ అనేది కొందరికి సదుపాయం, చాలా మందికి దౌర్భాగ్యం. ఒక ఇంట్లో ఏ.సి. ఉంటే ఆ ఇంట్లో వారికి చల్లదనం లభిస్తుంది. కాని వాతావరణంలో కార్బన్ డై ఆక్సయిడ్ పెరుగుతుంది. అంతేకాదు ఆ గదిని చల్లబరచడానికి ఏ.సి. బయటకు విడుదల చేసే వేడిగాలులతో ఆ ప్రాంతంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఫలితంగా ఇతరులకు వేడి ఎక్కువగా అనిపిస్తుంది. వాళ్ళు కూడా ఏ.సి. తెచ్చుకునే పరిస్థితి వస్తుంది. ఏ.సి.లు ఒక ప్రాంతంలో పెరిగిన కొద్ది అక్కడ బయటి ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఇదొక విషవలయం. లోపలున్న వారికి చల్లగా ఉంటుంది. బయటి వారికి వేడి పెరుగుతుంది.

జపానులో 2005లో కూల్ బిజ్ పాలసీ ప్రారంభమైంది. ఆఫీసుల్లో, మాల్స్‌లో టెంపరేచర్ 28 డిగ్రీల కన్నా తక్కువ ఉండరాదని నిర్దేశించింది. దీనివల్ల మంచి ఫలితాలు వచ్చాయి. దీనివల్ల 2010 నాటికి 16 కోట్ల 90 లక్షల టన్నుల కార్బన్ డై ఆక్సయిడ్ విడుదల తగ్గిందని తెలిసింది.

## అబూబీలు

నాడు చదువుకునేవారము
నేడు చదువు "కొంటున్నాము"
అంతా విద్యా వ్యాపారము
"అయ్యాబు"
కొత్తగా ప్రవేశములే లక్ష్యము

మితిమీరిన పోటీ తత్వము
మార్కులు గ్రేడులే ముఖ్యము
క్రీడా స్థలాలు నామమాత్రం
"అయ్యాబు"
ఫీజులు భారమే ఆద్యంతము

బాల్యం అందమైన కల ఊహల్లో భద్రం
అక్షరాలుదిద్దే ప్రాయంలో కార్మికులై ఛిద్రం
నిరక్షరాస్యత నెపంతో దారితప్పిన వైనం
"అయ్యాబు"
బాల కార్మికుల నిర్మూలన సంపూర్ణ అక్షరాస్యతతోనే సాధ్యం

14సం.ల బాలలు పనిలో ఉండటం నేరం
చదువు ఆపేసేది పూట గడవని పేదరికం
వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించేద్దాం
"అయ్యాబు"
భావి భారత పౌరుల భవిష్యత్తు బంగారు మయం

కట్టే కొట్టే తెచ్చే లా వద్దు చదువులు
రుబ్బితే అసలే అబ్బవు బుద్ధులు
గురువు మైత్రితో శిష్యులకి కల్గాలి మానసిక వికాసాలు
"అయ్యాబు"
బడులు కావు యంత్రాలు తయారయ్యే కర్మాగారాలు

తెలివికి కొలబద్ద కాదు ర్యాంకులు
సమాజ స్పృహ ఉండటమే నిబద్ధతలు
జ్ఞాన సముపార్జనలో ఉండవు హద్దులు
"అయ్యాబు"
శోధించి సాధించాలి నిత్యం కొత్త పాఠాలు

విద్యార్జనకు పేదరికం కాదు అడ్డు
సంకల్పం ఉంటే ఆకాశమే హద్దు
విద్య లేక వింతజీవి అసలే కావొద్దు
"అయ్యాబు"
విద్యయే వ్యక్తిత్వానికి చిట్టా పద్దు

ఉజ్వల భవిష్యత్తుకి ఆంగ్ల భాష అవసరమే
అదనపు భాషలు నేర్చుకోవటం అద్భుతమే
మానసిక వికాసానికి మాతృభాష అత్యవసరమే
"అయ్యాబు"
జగతిలో భాషలేన్నో భావం మాత్రం బ్రతుకు కొరకే




**- గీటురాయి డెస్క్**

**రాజకీయాల్లో** అందరూ అవకాశవాదులే. కొందరు మరింత ఎక్కువగా అవకాశ వాదం ప్రదర్శిస్తుంటారు. ఉదాహరణకు, చంద్రబాబు నాయుడు1999లో సెక్యులర్ పార్టీలతో పొత్తు పెట్టుకుని గెలిచారు. ఆ తర్వాత బీజేపీతో స్నేహం అవసరమయ్యింది. క్షణం ఆలస్యం చేయకుండా ఎన్డీయేకు జై కొట్టారు. ఆ తర్వాత 2002లో గుజరాత్ నరమేథం అందరికీ తెలిసిందే. అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీ. ముఖ్యమంత్రి హోదాలో నరేంద్రమోడీ ఈ మారణహోమాన్ని ఆపే ప్రయత్నం చేయలేదు సరికదా కనీసం ఆపడానికి కూడా ప్రయత్నించలేదు. ఇంత జరుగుతున్నా చంద్రబాబు నాయుడు బీజేపీతో స్నేహాన్ని వదల్లేదు. ఆ స్నేహం మరో రెండేళ్ళు కొనసాగించి 2004లో బీజేపీతో పొత్తు పెట్టుకుని ఎన్నికల గోదాలో దూకారు. కాని ఓటమి తప్పలేదు. ఆ తర్వాత ఎన్నికలు 2009లో వచ్చాయి. బీజేపీతో అంటకాగడం లాభసాటిగా కనిపించలేదు కాబట్టి వెంటనే మాట మార్చారు. తాను 2009లో మోసం చేశానని బాధపడ్డారు. ముస్లిము సమాజానికి క్షమాపణలు చెప్పుకున్నారు. ఎన్డీయే నుంచి బయటకు వచ్చేశారు. కాని తెలంగాణ ఉద్యమం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రెండుగా చీలిపోయిన తర్వాత 2014 ఎన్నికల్లో మరోసారి రంగు మార్చారు. మళ్ళీ బీజేపీ పంచన చేరారు. ముస్లిం సమాజం సహజంగానే చంద్రబాబును దూరంగా పెట్టింది. అయితేనేం తెలుగుదేశం గెలిచింది. ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఐదేళ్ళ పాటు ముస్లిం సమాజాన్ని తెలుగుదేశం అణిచేయడానికే ప్రయత్నించింది తప్ప ముస్లిముల బాగు కోసం చేసింది ఏదీ లేదని ఎందరో ముస్లిము కార్యకర్తలు ఆరోపించారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో మరోసారి బాబు రంగు మార్చారు. ఎన్డీయేకు కటీఫ్ చెప్పారు. కాని ముస్లిం సమాజం ఆయన్ను నమ్మలేదు.

ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పిన ఒక ప్రవచనం భావమేమిటంటే "ఒక విశ్వాసి ఒకే చోటు నుంచి రెండు సార్లు మోసపోడు". అంటే అర్థమేమిటి? నిజమైన ముస్లిములైతే ఒకేవిధంగా పలుమార్లు మోసపోకూడదు. అందుకే 2019లో ఎన్డీయేతో చంద్రబాబు తెగతెంపులు చేసుకున్నప్పటికీ ఆయన్ను ముస్లిం సమాజం నమ్మలేదు. ఈ ఎన్నికల్లో తెలుగు దేశానికి ఓటమి తప్పలేదు. కాని, కేంద్రంలో బీజేపీ నాయకత్వం లోని ఎన్డీయే గెలిచింది. అప్పటి నుంచి చంద్రబాబుకు బీజేపీతో స్నేహం మళ్ళీ చేయాలనే తపన పెరిగింది. మహానాడులో బీజేపీతో పొత్తు పెట్టుకోవాలన్న ప్రస్తావనను ఆమోదించడం వగైరా అనేక సంకేతాలు పంపినా బీజేపీ ప్రతిస్పందించలేదు. తెలుగు దేశానికి తలుపులు మూసేశామని బీజేపీ ఖరాఖండిగా స్పష్టం చేసింది. కాని పట్టువదలని విక్రమార్కుడిలా చంద్రబాబు మోడీ షాలను కాళ్ళావేళ్ళా పడి మొత్తానికి అనుకున్నది సాధించారు. ఈ పొత్తు కోసం చంద్రబాబు జనసేనతో కలిసి సీట్ల పంపకానికి కూడా సిద్ధపడ్డారు.

ఎన్నిసార్లు చంద్రబాబు రంగుమార్చారు. ఊసరవెల్లిలా రంగులు మార్చేవారిని ఎవరైనా ఎలా నమ్మగలరు? ముస్లిం సమాజం ఆయన్ను నమ్మగలదా? నమ్మి ఆయనకు ఓటు వేయడమంటే ఆంధ్ర రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులుగా కూడా రావచ్చు. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి తెలుగుదేశం మద్దతిస్తూ పదేళ్ళుగా కొనసాగుతున్న దోపిడీ పాలనకు, మైనారిటీల వేధింపుకు వత్తాసు పలుకుతుంది. ఇన్నిసార్లు రంగులు మార్చిన చంద్రబాబును ముస్లిములు నమ్మగలరా? నమ్మి ఓటు వేయగలరా? ఓటు వేసి మళ్ళీ మోసపోతారా?




# మదర్సా నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తగా ఎదిగిన మొయినుద్దీన్

**అడ్డంకులు** ఎదురైనా జీవితంలో ఎదగాలనుకునే వారికి మదర్సాలో చదువుకున్న వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ మొయినుద్దీన్ జీవితమే స్ఫూర్తి.

డాక్టర్ మొయినుద్దీన్ ఉత్తరప్రదేశ్‌లోని జలాల్‌పూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో జన్మించారు. మొయినుద్దీన్ తన ప్రాథమిక విద్యను మదరసా నిదా హక్ (జలాల్‌పూర్) నుండి పొందాడు. చదువుకోవాలనే తపనతో మదర్సా తరువాత చదువు కొనసాగించాడు.

మొయినుద్దీన్ అలహాబాద్ (ప్రయాగ్‌రాజ్) నుండి డిగ్రీ పొందారు. మొయినుద్దీన్ శామ్ హిగ్గిన్‌బాటమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, అలహాబాద్ నుండి పిహెచ్‌డి పొందారు.

డాక్టర్ మొయినుద్దీన్ ప్రస్తుతం డెహ్రాడూన్‌లోని మాయా కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ అండ్ టెక్నాలజీ, కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ, డెహ్రాడూన్, ఉత్తరాఖండ్‌లో అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

డాక్టర్ మొయినుద్దీన్ వ్యవసాయ పరిశోధనలో చేసిన కృషికి అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు.

2013లో అలహాబాద్ యూనివర్శిటీలో "15వ ఇండియన్ అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ అండ్ ఫార్మర్స్ కాంగ్రెస్" సందర్భంగా మొదటి సారిగా డాక్టర్ మొయినుద్దీన్‌కి యంగ్ సైంటిస్ట్ అవార్డు లభించింది.

డాక్టర్ మొయినుద్దీన్ అనేక అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యారు.

2021లో ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లోని శోభత్ డీమ్డ్ యూనివర్శిటీలో డాక్టర్ మొయినుద్దీన్ కి ఉత్తమ వ్యవసాయ శాస్త్రవేత్త అవార్డు లభించింది.

2022లో నేపాల్‌లోని పోఖారాలోని త్రిభువన్ విశ్వవిద్యాలయంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్రీలో డాక్టర్ మొయినుద్దీన్‌కి అత్యుత్తమ శాస్త్రవేత్త అవార్డు లభించింది.

డాక్టర్ మొయినుద్దీన్ ఇండియన్ సొసైటీ ఆఫ్ అగ్రోనమీ, అగ్రోనమీ డివిజన్, ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీలో జీవితకాల సభ్యుడు కూడా.

డాక్టర్ మొయినుద్దీన్ సొసైటీ ఆఫ్ అగ్రోనమీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్, సామ్ హిగ్గిన్‌బాటమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్, టెక్నాలజీ అండ్ సైన్సెస్, అలహాబాద్‌లో క్రియాశీల సభ్యుడు.

డాక్టర్ మొయినుద్దీన్ ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని అగ్రికల్చరల్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సొసైటీలో క్రియాశీల జీవిత సభ్యుడు కూడా.

అనేక జాతీయ సెమినార్‌లు సమావేశాలలో డాక్టర్ మొయినుద్దీన్ పాల్గొన్నారు. డాక్టర్ మొయినుద్దీన్ తండ్రి హాజీ మునీర్ అహ్మద్ మీర్జా గాలిబ్, ఇంటర్ కాలేజ్ జలాల్‌పూర్‌లో ప్రిన్సిపాల్‌గా పనిచేశారు

"తన కష్టార్జితంతో వ్యవసాయంలో శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవ చేస్తున్నాడు" అని గర్వంగా చెప్పారు డాక్టర్ మొయినుద్దీన్ తండ్రి హాజీ మునీర్ అహ్మద్ మీర్జా గాలిబ్.

డాక్టర్ మొయినుద్దీన్ యువతకు సందేశమిస్తూ "సమయం విలువను గుర్తించి దానిని వృధా చేయకుండా ఉండండి, సమయానికి విలువ ఇవ్వనివారు వెనుకబడిపోతారు" అని అన్నారు.

# చేతబడి





- ఇరం

**ఖమ్మం** జిల్లాలో దారుణం జరిగింది. చేతబడి చేస్తున్నారనే నెపంతో ఇద్దరు వ్యక్తులపై దాడి జరిగింది. ఇందులో ఒకరు దివ్యాంగుడు. చేతబడి చేస్తున్నారంటూ అవమానపరచడం, వేధింపులకు గురిచేయడం, దాడులు చేసి చంపడం వంటి అమానుష సంఘటనలు నేడు కూడా కొనసాగడం చాలా విషాదకరం. కొన్నిచోట్ల పండ్లు పీకేయడం, చెట్లకు కట్టేసి చావ బాదడం జరుగుతోంది. నగ్నంగా ఊరేగించడం, మరుగుతున్న వేడి నూనెలో చేతులు ముంచటం మాత్రమే కాదు సజీవదహనాల వార్తలు కూడా వస్తున్నాయి. చేతబడి చిల్లంగి వంటి సాకులతో కొనసాగుతున్న ఈ హింసాకాండ సమాజంలోని మూఢ నమ్మకాలకు నిదర్శనం.

ఈ దాడులన్నీ నిజానికి సమాజంలో ఉన్న అజ్ఞానంతో జరుగుతున్న దాడులుగా భావించినా, దాడులకు గురవుతున్న వారు దళిత బడుగు బలహీనవర్గాలే అన్నది గమనార్హం. ఈ చేతబడులు, బాణామతుల పేరుతో దాడులనేవి ఎక్కువగా గ్రామల్లోనే జరుగు తున్నాయి. గ్రామాల్లో పాతకక్షలు తీర్చుకోడానికి కూడా ఈ సాకు ఉపయోగపడుతుండవచ్చు. నిరక్షరాస్యత అజ్ఞానాల వల్ల కూడా ఈ దాడులు జరుగుతున్నాయి. విచిత్రమేమంటే పాలకులు, చదువకున్న వారే మూఢనమ్మకాల్లో ఉన్నప్పుడు చదువులేని పల్లెజనాల్లో ఈ మూఢాచారాలు మరింత ఎక్కువగా ఉండడంలో ఆశ్చర్యం లేదు.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఒకవైపు మనదేశం రాకెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నా, మరోవైపు మూఢనమ్మకాలు, క్షుద్రపూజలు, చేతబడి లాంటివి విలయతాండవం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలోనే కాకుండా నగరాలు, పట్టణాలలో సైతం మూఢనమ్మకాలు, మంత్ర తంత్రాలు రాజ్యమేలుతున్నాయి. గ్రామాలలో అనారోగ్యం బారిన పడినవారు తమ కుటుంబాలలో ఆర్థికంగా నష్టం జరిగినప్పుడు, చేతబడులు, మంత్రాల వలనే ఈ దుస్థితి దాపురించిందని, క్షుద్రపూజలు చేసే స్వాములు, మంత్రాలను తరిమికొట్టే బాబాలను ఆశ్రయిస్తున్నారు. ఫలానా వారు చేతబడి చేశారని వాళ్ళు చెప్పడంతో దాడులు జరుగు తున్నాయి. సినిమాలూ టీవీ సీరియల్స్ కూడా చేతబడులను ప్రోత్సహించేలాగే ఉన్నాయి. రాజకీయ నాయకుల వైఖరి కూడా మూఢ నమ్మకాలను ప్రోత్సహించేదిగానే ఉంది.

బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్‌పై చేతబడి జరిగిందనే వార్తలు ఇటీవల తీవ్ర కలకలం రేపాయి. కేసీఆర్ ఉంటున్న నందినగర్ నివాసం పక్కన గల ఖాళీ ప్రాంతంలో చేతబడి, క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కనిపించాయని వార్తలు వచ్చాయి. కొన్నేళ్ల క్రితం బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎన్నికలకు ముందు ఒక మంత్రగాడిని కలిసిన వార్త కూడా అందరు చదివే ఉంటారు. అలాగే దివంగత జయలలిత అనారోగ్యానికి కారణం క్షుద్రపూజలే అన్న వార్తలు కూడా అప్పట్లో బలంగా వినిపించాయి. మన సమాజంలో చేతబడుల భయాలు ఎంత బలంగా ఉన్నాయో అర్థం చేసుకోడానికి ఈ ఉదాహరణలు చాలు.

వైజ్ఞానికంగా ఒకవైపు ముందడుగు వేస్తూ ఉంటే మరోవైపు తెలంగాణలోని పల్లెల్లో, గ్రామాల్లో చేతబడి పుకార్లతో దాడులు, అమాయకుల హత్యలు నిరాఘాటంగా కొనసాగడం మన సమాజంలోని వైరుధ్యాన్ని సూచిస్తుంది. అనేక రాకెట్లను

అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించినా మనం వాటికి పూజలు చేయకుండా ప్రయోగించలేం. ఎక్కడైనా కోసిన నిమ్మకాయ, కొన్ని పూలు కనబడితే భయంతో వణికిపోతాం. వాటిని అక్కడ పెట్టారని ఎవరిపైనైనా అనుమానం వస్తే చాలు వెంటనే గుంపుగా దాడులు చేయడం జరుగుతోంది. పండ్లు పీకేయడం, నాలుక కోసేయడం, సజీవదహనం చేయడం వంటివి చాలా మామూలుగా జరిగిపోతున్నాయి. చితకగొట్టడం, రాళ్ళతో కొట్టడం, మలమూత్రాదులు నోట్లో వేయడం, వివస్త్రలు చేసి ఊరేగించడం వంటివి జరుగుతున్నాయి. కాస్త గమనిస్తే ఈ హత్యలకు గురవుతున్న వారిలోను మహిళలు ఎక్కువగా కనబడతారు. అందులోను విధవలైన మహిళలు, పెళ్ళికాని స్త్రీలు, భర్త నుండి విడిపోయిన స్త్రీలు ఎక్కువగా ఉంటారు. సమాజంలో అత్యంత బలహీనమైన వర్గాలివి.

అత్యంత దారుణంగా, అమానుషంగా ఈ దాడులు జరుగుతున్నప్పటికీ సమాజం పట్టించుకున్నట్లు కనబడడం లేదు. రాజకీయ నాయకులు ఈ వార్తలకు అస్సలు ప్రాముఖ్యత ఇస్తున్న సూచనలు లేవు. పోలీసులు చాలా సందర్భాల్లో తమాషా చూస్తున్నారు. బాణామతి పేరిట జరిగే ఈ హత్యలను పాతకక్షల కారణంగా జరిగిన హత్యలుగా లేదా ఆస్తి తగాదాల కారణంగా జరిగిన హత్యలుగా చూపించి వదిలేస్తున్నారు. ఇలాంటి హత్యలకు గురవుతున్న వారందరూ దళితులు, ఆదివాసి ప్రజలే అన్నది గమనార్హం. అజ్ఞానం, అవిద్య వంటి కారణాల వల్ల చేతబడి, బాణామతి, మంత్రతంత్రాలపై నమ్మకం కూడా వీళ్ళలో ఎక్కువగానే కనబడుతుంది.

సమాజంలో మూఢనమ్మకాలను నివారించడానికి, వైజ్ఞానిక, శాస్త్రీయ ధోరణి, ఆలోచనలు పెంచడానికి ప్రభుత్వాలు పని చేయవలసిన అవసరం ఉంది. అందుకు అవసరమైన చట్టాలు చేయాలి. ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలి. అప్పుడే ఈ దారుణమైన సంఘటనలను నివారించగలం.

మహారాష్ట్రలో ప్రముఖ హేతువాది నరేంద్ర ధబోల్కర్ హత్య తరువాత 2013 అగష్టు 24న మహారాష్ట్ర ప్రభుత్వం మూఢ నమ్మకాల వ్యతిరేక ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. స్వాతంత్ర్యానంతరం ఇలాంటి చట్టం రావడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కర్నాటక, అస్సామ్, తమిళనాడు రాష్ట్రాలు ఇలాంటి చట్టం అమలు విషయమై ఆలోచిస్తున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. మనదేశంలో, మన సమాజంలో మూఢ నమ్మకాలకు కొదువలేదు. చేతబడి బాణామతి పేరుతో జరుగుతున్న హత్యలు కూడా తగ్గడం లేదు. కొన్ని గణాంకాల ప్రకారం ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు ఏటా ఇలాంటి హత్యలు దాదాపు 200 వరకు జరిగేవని తెలుస్తోంది. పాలకులే మూఢనమ్మకాలను వదిలించుకోలేని కాలం ఇది. వాస్తు దోషం వల్ల భవనాలను పడగొట్టి మళ్ళీ కట్టించుకుంటున్నారు. నిజానికి పాలకులు భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి శాస్త్రీయతను, శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా వాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణావాదాన్ని ప్రజలలో పెంపొందించేవిధంగా ప్రయత్నించాలి. కాని ఆ పని చేసిన పాలకులు కనబడడం లేదు. జ్యోతిష్యానికి శాస్త్రీయ పునాదులు లేకపోయినా బాబాలను సందర్శించే నేతలే అందరూ. వాస్తుకు శాస్త్రీయత లేకపోయిన వాస్తు కోసం భవనాలను కూలగొడతారు. జ్యోతిష్యం, వాస్తు ఇప్పుడు విశ్వవిద్యాలయాల బోధనాంశాలుగా మారిపోయిన కాలంలో మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంలో జ్యోతీష్యం, వాస్తులను చేర్చలేదన్నది గమనించాలి.

రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లలోను ఈ మూఢ నమ్మకాలు కనబడుతున్నప్పుడు చదువులేని గ్రామీణ ప్రాంతాల్లో ఇవి మరింత ఎక్కువ ఉండడంలో ఆశ్చర్యం లేదు. ఈ మూఢ నమ్మకాల వల్ల ముఖ్యంగా బలహీనవర్గాలే బాధితులవుతున్నారు. జనవిజ్ఞానవేదిక వంటి సంస్థలు ప్రజల్లో చైతన్యం పెంచడం ద్వారా ఈ సమస్యను ఎదుర్కొనే ప్రయత్నం చేస్తున్నాయి. అత్యంత దురదృష్టకరమైన విషయమేమంటే ప్రజా జీవితంపై తీవ్రమైన ప్రభావం వేసే టీవీ మాధ్యమం ఈ మూఢనమ్మకాలను పెంచే సీరియళ్ళను ప్రసారం చేయడం. క్షుద్రపూజలు, అతీంద్రియ శక్తులు వంటి మూఢనమ్మకాలను సీరియళ్ళు చూపించడమే కాదు, సినిమాలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తున్నాయి. స్త్రీలను మంత్రగత్తెలుగా, చేతబడులు చేసేవారిగా దెయ్యాలు పట్టినవారిగా చూపించే కార్యక్రమాలు, సినిమాలు సమాజంపై ఎలాంటి ప్రభావం వేస్తాయో వేరే చెప్పనవసరం లేదు.

మన సమాజంలో మరో పెద్ద రుగ్మత ఏమంటే పుకార్లు శరవేగంగా వ్యాపిస్తాయి. ఇప్పుడు హైటెక్ యుగంలో వాట్సప్ తదితర రూపాల్లో మరింత వేగంగా వ్యాపిస్తున్నాయి. "ఎవరో తెల్లచీర కట్టుకున్న స్త్రీ అర్ధరాత్రి సంచరిస్తుందని, దగ్గరకు వెళితే మాయమవుతుందని, ముట్టుకుంటే రక్తం కక్కుకుని చనిపోతారని" ఇలాంటి పుకార్లు కార్చిచ్చులా వ్యాపిస్తుంటాయి. ప్రజలు తమ ఇంటి తలుపులపై "ఓ స్త్రీరేపు రా" వంటి వాక్యాలు రాసుకుని రక్షణ పొందే ప్రయత్నాలు మనం చూశాం. ఈ పుకార్లను వ్యాపంపజేసే వ్యాధి వల్ల క్షణాల్లో ఫలానా వాళ్ళు చేతబడి చేయడం వల్లనే పిల్లలకు జ్వరాలు వస్తున్నాయని, లేదా పిల్లలు చనిపోయారని వగైరా కట్టుకథలు ప్రచారంలోకి వచ్చేస్తాయి. వెంటనే ప్రజలు రెచ్చిపోయి దాడులకు పాల్పడడం జరిగిపోతుంది. సమాచార సదుపాయాలు ఎంతగా పెరిగితే అంతగా పుకార్లు వ్యాపించే అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. బడుగు బలహీనవర్గాలను లక్ష్యంగా చేసుకుని వారే చేతబడికి పాల్పడ్డారని పుకార్లు లేవదీయడం నేడు చాలా తేలికైపోయింది. ఈ మూఢనమ్మకాలను నివారించాలంటే కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# అణిచివేతల ఉక్కుపాదం క్రింద చైనా ముస్లిములు

**చైనా**లోని హూయీ ముస్లిముల గురించి ఇటీవల ఒక వార్త వచ్చింది. 1934లో జపాన్ చైనాపై దాడి చేసి చాలా ప్రాంతాలు ఆక్రమించుకుంది. 1937లో చైనా జపాన్ యుద్ధానికి కారణం ఇదే. ఈ యుద్ధంలో చైనాలోని ముస్లిములు పోషించిన పాత్రపై ఇటీవల న్యూలైన్ మ్యాగజైన్ వివరణాత్మక కథనం వెలువరించింది. ఆధునిక కాలంలో బలమైన చైనా నిర్మాణానికి పోరాడడం తప్పనిసరని హూయీ ముస్లిములు నిర్ణయించారు. ఇది ధార్మికంగా చేయవలసిన జిహాద్‌గా కూడా గుర్తించారు. చైనాలో ముస్లిములు అనేక శతాబ్దాలుగా ఉంటున్నారు. హూయీ ముస్లిములను తనవైపు తిప్పుకోడానికి జపాన్ చాలా ప్రయత్నాలు చేసింది. చివరకు స్వయంపాలనాధికారాలతో ప్రత్యేకరాష్ట్రం ఇస్తామని కూడా హూయీ ముస్లిములకు హామీ ఇచ్చారు. కాని హూయీ ముస్లిములు చైనా కోసం బలంగా నిలబడ్డారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగలేదు. జపాన్‌పై పోరాటంలో కీలకపాత్ర పోషించారు.

కాని తర్వాత ఏం జరిగింది? ఇప్పుడేం జరుగుతోంది? కొన్నేళ్ళ క్రితం చైనాలోని యున్నాన్ ప్రాంతంలోని నాగూలో ముస్లిములు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 14వ శతాబ్దానికి చెందిన ఒక మస్జిదును పాక్షికంగా ప్రభుత్వం కూల్చేయడానికి తీసుకున్న నిర్ణయంపై ఈ నిరసన ప్రదర్శనలు జరిగాయి. మస్జిదు నిర్మాణాన్ని కొంతకాలం క్రితం విస్తరించారు. అయితే 2020లో అక్కడి న్యాయస్థానం మస్జిదు కొత్తగా విస్తరించిన నిర్మాణాలను కూల్చేయాలని ఆదేశించింది. ఇక్కడ హూయీ మైనారిటీ ముస్లిములు అధికంగా నివసిస్తున్నారు. చైనాలో హూయీ ముస్లిములు మూడవ అతిపెద్ద మైనారిటీ సముదాయం. వీగర్ ముస్లిముల మాతృభాష వేరు. హూయీ ముస్లిముల మాతృభాష మాండారిన్. హాన్ మెజారిటీ సముదాయానికి సాంస్కృతికంగా చాలా సన్నిహితంగా కనబడే మైనారిటీ సముదాయం ఇది. అయినప్పటికీ చైనా ప్రభుత్వం ముస్లిముల పట్ల శత్రుత్వమే చూపిస్తోంది. చైనా రాజ్యాంగంలో మతస్వేచ్ఛ ఉంది కాని ఇటీవల మతస్వేచ్ఛను, ముఖ్యంగా ముస్లిముల మతస్వేచ్ఛను కాలరాసే ప్రయత్నాలు ప్రభుత్వం ముమ్మరం చేసింది. ఇది గత కొంతకాలంగా జరుగుతూ వస్తున్నదే.

చైనాలోని జిన్జియాంగ్ ప్రాంతంలో దాదాపు మూడింట రెండు వంతుల మస్జిదులు చైనా ప్రభుత్వ విధానాల వల్ల కేవలం మూడేళ్ళలో కూల్చివేయబడ్డాయి లేదా శిథిలమయ్యాయని 2019లో ఒక నివేదిక ప్రకటించింది.

సుమారు 16,000 మసీదులు నష్టానికి గురయ్యాయి. ఈ ప్రాంతంలోని మస్జిదుల్లో 65 శాతం నాశనమయ్యాయని, ఆస్ట్రేలియన్ స్ట్రాటజిక్ పాలసీ ఇన్స్టిట్యూట్ (ASPI) థింక్ ట్యాంక్ చెప్పింది. ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ విషయాన్ని కనిపెట్టారు.

2017 నుండి చాలా వరకు నష్టం జరిగింది. సగానికి పైగా అంటే 8,500 మస్జిదులు పూర్తిగా కూల్చివేయబడ్డాయి. చైనా ప్రభుత్వం వీగర్ ముస్లిముల సాంస్కృతిక వారసత్వాన్ని చురుకుగా చెరిపివేస్తోంది మార్చేస్తోందని ASPI నివేదిక కనుగొంది.

సాంస్కృతిక విప్లవం తరువాత, 3,000 కంటే తక్కువ మసీదులు మిగిలి ఉన్న ఈ ప్రాంతంలోని మస్జిదుల సంఖ్యను "కనిష్ట స్థాయికి" తీసుకువచ్చినట్లు నివేదిక పేర్కొంది.

వీగర్ ప్రజలపై చైనా అణిచివేత గురించి బ్రిటన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో, షింజ్యాంగ్ లో అక్రమంగా నిర్బంధించిన వారిని విడుదల చేయాలని పిలుపు ఇచ్చింది. ఆ తర్వాత ఈ నివేదిక వెలుగులోకి వచ్చింది.

బ్రిటనుకు చెందిన దక్షిణ ఆసియా, కామన్వెల్త్ దేశాల విదేశాంగ మంత్రి లార్డ్ అహ్మద్ ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో మాట్లాడుతూ, షింజ్యాంగ్ లో చైనా అధికారుల సొంత పత్రాల ద్వారా క్రమబద్ధమైన మానవ హక్కుల ఉల్లంఘన గురించిన బలవంతపు ఆధారాలు ఉన్నాయి అన్నారు.

బలవంతపు శ్రమ, బలవంతపు కుటుంబ నియంత్రణ, సంస్కృతిపై, మతంపై ఉన్న ఆంక్షల గురించి "విశ్వసనీయ" నివేదికలను ఆయన ప్రస్తావించారు. అనేక సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ బీజింగ్ ఈ ప్రాంతంలో మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలను పదేపదే ఖండిస్తోంది. షింజ్యాంగ్ లోని ప్రభుత్వ విధానాలు పేదరికాన్ని తొలగించడానికి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి రూపొందించబడ్డాయని చెబుతోంది.

చైనా ప్రభుత్వం ఇటీవల ఈ ప్రాంతంలోని నిర్బంధ శిబిరాలను "వృత్తి శిక్షణా కేంద్రాలు"గా సమర్థిస్తూ ఒక నివేదికను ప్రచురించింది. ప్రతి సంవత్సరం పదిలక్షల మందిని ఇక్కడి కార్మిక శిక్షణ కార్యక్రమాలకు పంపుతున్నామని ఒక శ్వేతపత్రంలో తెలిపింది.

ఇస్లామిక్ వాస్తు నిర్మాణాలను, చిహ్నాలను తొలగించడానికి జరుగుతున్న ప్రయత్నాలను ASPI నివేదిక బట్టబయలు చేసింది. రూపు మార్చబడిన అనేక మస్జిదులను సూచిస్తూ, "తరచుగా షింజ్యాంగ్‌లో పునరుద్ధరణ పనుల సాకుతో సాంస్కృతిక విధ్వంసం జరుగుతందని" ASPI నివేదిక పేర్కొంది.

కార్గిలిక్‌లోని జేమ్ మసీదు విషయంలో, మసీదుకు సంబంధించిన అరబిక్ రచన, నెలవంక చిహ్నాలను తొలగించారు. "పార్టీని ప్రేమించండి, దేశాన్ని ప్రేమించండి" అనే ప్రభుత్వ ప్రచార ఎర్ర బ్యానర్ వేలాడదీశారు

మసీదులతోపాటు, ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంతంలోని పవిత్ర మందిరాలు, స్మశానవాటికలు, ఇతర ధార్మిక పర్యటన స్థలాలను అపవిత్రం చేశారు. 30 శాతం పవిత్ర స్థలాలను కూల్చివేశారని, మరో 27.8 శాతం ఏదో ఒక విధంగా దెబ్బతిన్నాయని ASPI నివేదిక చెప్పింది.

వీగర్ భాష, సంగీతం, వాస్తు, నివాసాలు, ఆహార అలవాట్లు కూడా మార్చడం లేదా తొలగించడం ద్వారా వీగర్ సామాజిక, సాంస్కృతిక జీవితాన్ని మార్చేసే బలవంతపు ప్రయత్నాలు చైనా చేస్తోందని నివేదిక ప్రకటించింది.

అమెరికా ఆంక్షలు విధించింది. షింజ్యాంగ్ లో మైనారిటీలపై చైనా అణిచివేతలను ప్రపంచదేశాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. షింజ్యాంగ్‌లో ఉత్పత్తి చేయబడిన ఎగుమతులపై పరిమిత నిరోధంతో అనేక చర్యలు తీసుకున్నారు. చైనాపై ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది.


ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్

భారతదేశపు మొట్టమొదటి ఇస్లామిక్ కాల్ సెంటర్.

తెలుగు - హిందీ - ఇంగ్లీష్ - తమిళం - కన్నడ - మరాఠీ - బెంగాలీ

భాషలలో సేవలందిస్తుంది. ఇస్లామ్‌కు సంబంధించిన అపోహలు, అపార్థాలను దూరంచేస్తూ, ఉదయం 8గం. నుండి రాత్రి 12గం. వరకు ఇస్లాం యొక్క సరియైన పరిజ్ఞానాన్ని అందిస్తుంది.

ఇస్లాంకు సంబంధించిన సందేహాల సమాధానం కోసం,

ఉచితంగా దివ్యఖుర్ఆన్ కోసం సంప్రదించండి:

1800 572 3000

# క్షమా గుణం

**- గీటురాయి డెస్క్**

**ఓ ప్రవక్తా! మేము నిన్ను ప్రపంచ మానవులకు కారుణ్యంగా పంపాము. (దివ్య ఖుర్ఆన్ 21:107)**

ప్రవక్త ముహమ్మద్ (స) జీవితంలో అనేక సంఘటనలు ఆయన క్షమాగుణం ఎంత గొప్పదో చాటి చెబుతున్నాయి. నేటికి దాదాపు పదిహేను వందల సంవత్సరాల క్రితం స్త్రీని స్వంత ఆస్తిగా పురుషుడు పరిగణించే కాలంలో ప్రవక్త ముహమ్మద్ (స) బోధనలు మానవాళిని సరైన మార్గంపై నడిపించాయి. మహిళలకు గౌరవాన్నిచ్చాయి. ఆస్తి హక్కును ఇచ్చాయి. మానవ హక్కులను కట్టబెట్టాయి. కట్టుబాట్ల పవిత్ర బంధనాల నుంచి స్వేచ్ఛనిచ్చాయి. ఇష్టంలేని వివాహంలో మగ్గిపోయే పరిస్థితి లేకుండా కాపాడాయి.

ప్రవక్త ముహమ్మద్ (స) వ్యక్తిత్వం గురించి ఏమాత్రం అవగాహన లేని వారు ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచే ప్రయత్నాలు ఎన్నైనా చేయవచ్చు గాక. ఇలాంటి ప్రయత్నాలు ప్రారంభకాలంలోను జరిగాయి. నేటి వరకు జరుగుతూనే ఉన్నాయి. కాని, చరిత్ర పుటల్లో కారుణ్యానికి, క్షమాపణలకు, మృదువైఖరికి, మన్నింపుకు మారుపేరుగా నమోదైన అనేక సంఘటనలను ఈ ప్రయత్నాలు చెరిపి వేయలేవు. అలాగే ప్రవక్త చూపించిన సన్మార్గం, మన్నింపు వైఖరులను ముస్లిం సమాజం కూడా మరోసారి మననం చేసుకోవలసిన అవసరం ఉంది.

ఇస్లాం ప్రారంభ కాలంలో ప్రవక్త ముహమ్మద్(స)పై హత్యా ప్రయత్నాలు జరిగాయి. అలాంటి ఒక సంఘటనలో ఒక యూద మహిళ ప్రవక్త ముహమ్మద్ (స)కు కానుకగా గొర్రె మాంసం తీసుకొచ్చి ఇచ్చింది. ఆ మాంసంలో ఆమె విషం కలిపింది. హత్యాప్రయత్నానికి పాల్పడిన ఆ మహిళను హతమార్చడానికి ఆయన అనుచరులు సిద్ధమయ్యారు. కాని ఆయన ఆమెను క్షమించి వదిలేశారు.

వివిధ సందర్భాల్లో ప్రవక్త ఎలా మన్నింపు వైఖరి అనుసరించేవారో నేడు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి ఎన్నో సందర్భాలున్నాయి. ప్రవక్త ముహమ్మద్ (స) పై ఒక మహిళ చెత్త కుమ్మరించేది. ఆయన ఇంటి నుంచి మస్జిదుకు నడిచి వెళ్ళే దారిలో ఆమె ఇల్లు ఉంది. ఇంటి పై కప్పు నుంచి ఆమె చెత్త ఆయనపై పారేసేది. ఆయన మౌనంగా వెళ్ళిపోయేవారు, ఏమీ అనేవారు కాదు. ఒక రోజు ఆయన వెళుతున్నప్పుడు ఈ మహిళ కనిపించలేదు. ఆయన అక్కడ ఆగి ఆ మహిళ గురించి అక్కడి వారిని అడిగారు. ఆమె అనారోగ్యంతో మంచంపై ఉందని తెలిసింది. ప్రవక్త ముహమ్మద్ (స) ఆమె ఇంటికి వెళ్ళి ఆమెను పరామర్శించారు. ఆమెకు ధైర్యం చెప్పారు. ప్రవక్త వైఖరి ఆమెపై గొప్ప ప్రభావం వేసింది.

ఒక రోజు ప్రవక్త ప్రయాణంలో ఒక చెట్టుకు ఆనుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన్ను హతమార్చడానికి ఇదే మంచి సమయమని ఒక శత్రువు చేతిలో కత్తితో ఆయన ముందుకు వచ్చి, "ఇప్పుడెవరు నిన్ను రక్షిస్తారని" కత్తి దూశాడు. అల్లాహ్ రక్షిస్తాడని ప్రవక్త చెప్పారు. ఇంతలో శత్రువు చేతిలో కత్తి జారిపోయింది. ప్రవక్త ఆ కత్తి తన చేతిలో తీసుకుని ఇప్పుడు నిన్నెవరు రక్షిస్తారని అడిగారు. ఆ వ్యక్తి వణుకుతూ "ఎవరు

లేరు" అన్నాడు. ప్రవక్త అతనితో "తప్పు... నిన్ను కూడా అల్లాహ్ యే రక్షిస్తాడని" అన్నారు. ఆ వ్యక్తిని క్షమించి వదిలేశారు.

ప్రవక్త పినతండ్రి హజ్రత్ హంజా(రజి)ను అత్యంత భయంకరంగా హతమార్చిన వారిని ఆయన క్షమించారు. తన కుమార్తె జైనబ్ గర్భంతో ఉన్నప్పుడు ఆమెపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి, ఆమెకు గర్భస్రావ మయ్యేలా చేసిన శత్రువును క్షమించారు. మక్కా నగరంలో తనపై దౌర్జన్యా లకు, దుర్మార్గాలకు పాల్పడిన శత్రువులందరినీ మక్కా విజయం తర్వాత క్షమించారు.

క్షమా గుణానికి సంబంధించి అనేక సంఘటనలు మన ముందుకు వస్తాయి. ఒకసారి ప్రవక్త తన అనుచరులతో మస్జిదులో ఉన్నప్పుడు ఒక పల్లెవాసి అక్కిడి వచ్చాడు. అక్కడే మూత్రవిసర్జన చేస్తున్నాడు. అనుచరులు కోపంగా ఆగు ఆగు అని అతనివైపు వెళ్ళబోతే, ప్రవక్త వారిని అడ్డుకున్నారు. బకెటు నీళ్ళు తెచ్చి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయమని చెప్పారు. ఆ పల్లెవాసితో మస్జిదు ఆరాధనా ప్రదేశమని, ఇక్కడ మూత్రవిసర్జన వంటి పనులు చేయరాదని చెప్పి పంపేశారు.

అపకారికి నుపకారము నెపమెన్నక చేయడమే ప్రవక్త జీవితంలో మనకు కనిపిస్తుంది. హజ్రత్ ఆయేషా (రజి) వ్యక్తిత్వంపై బురద చల్లడానికి మదీనా నగరంలో కొందరు కపటులు ప్రయత్నించిన సంఘటనలోను ఈ క్షమా గుణాన్ని మనం చూడవచ్చు. ఈ ప్రయత్నం చేసిన వారిలో మిస్తా ఒకడు. నిజానికి అతను హజ్రత్ ఆయేషా (రజి) తండ్రి హజ్రత్ అబూబక్ర్ (రజి) నుంచి ఆర్థికసహాయం అందుకుంటూ జీవితం గడుపుతున్న వ్యక్తి. ఈ సంఘటన తర్వాత హజ్రత్ అబూబక్ర్(రజి) కోపంతో ఇక తాను అతనికి ఆర్థిక సహాయం నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. అప్పుడు దివ్య ఖుర్ఆన్ ఈ విధంగా ప్రకటించింది.

"మీలోని ప్రముఖులు, స్థితిపరులు తమ బంధువులకూ, నిరుపేదలకూ, అల్లాహ్ మార్గంలో వలస వచ్చిన ప్రజలకూ, సహాయం చేయకూడదని ప్రమాణం చేయరాదు. వారిని క్షమించాలి, వారి (తప్పులను)ని ఉపేక్షించాలి. మిమ్మల్ని అల్లాహ్ క్షమించాలని మీరు కోరుకోరా? అల్లాహ్ గుణం ఏమిటంటే, ఆయన క్షమించేవాడు, కరుణించేవాడూను" (దివ్య ఖుర్ఆన్ 24: 22)

ఆ వెంటనే అబూబక్ర్(రజి) తనకు అల్లాహ్ క్షమాభిక్ష కావాలని ప్రకటించడమే కాదు, ఆ వ్యక్తికి తన ఆర్థిక సహాయాన్ని మరింత పెంచారు.

క్షమాగుణం, మన్నింపు వైఖరులకు ఇస్లాం అత్యధిక ప్రాముఖ్యం ఇచ్చింది. నేడు మానవ సంబంధాల్లోను, సామాజిక సంబంధాల్లోను ముఖ్యంగా కావలసింది ఈ గుణమే. ప్రవక్త జీవితం దీనికి ఆదర్శంగా మన ముందు ఉంది.


యువతరానికి
విప్లవనాదం
చేతనవాదం

సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

ఒక వారం చదవండి
ప్రతి వారం చదువుతారు !

చందా వివరాలు

| | |
|---|---|
| విడిప్రతి | ₹ 15 |
| ఆరు మాసాల చందా | ₹ 375 |
| సాలుసరి చందా | ₹ 750 |

ఆన్‌లైన్ ద్వారా పైకం చెల్లించి గీటురాయి వారపత్రికను తెప్పించుకోవచ్చు.

బ్యాంక్ అకౌంట్ వివరాలు
GEETURAI WEEKLY
Central Bank of India,
Noor Khan Bazar Branch, Hyderabad
A/c. No. 1042789768
IFSC Code. CBIN0282407

లేదా

పైకాన్ని యం.ఓ. లేక డి.డి. ద్వారా కూడా పంపవచ్చు. డి.డి ద్వారా పంపదలిస్తే డి.డి.ని 'Geeturai Weekly' పేర మాత్రమే తీయాలి.

GEETURAI WEEKLY
SANDESHA BHAVANAM, LAKKADKOT,
CHATTA BAZAR, HYDERABAD - 500 002.
Phone: 24564583, 24576237
E-mail: geeturaiweekly@gmail.com



# సూర్యచంద్రులను గురించి ఖుర్ఆన్ ఏమంటోంది?

- ముహమ్మద్ వహీదుద్దీన్

**దివ్య ఖుర్ఆన్**లో అల్లాహ్ ఈ విధంగా సెలవిచ్చాడు : ఆకాశంలో బురుజులను నిర్మించి, అందులో ప్రజ్వలమైన దీపాన్ని, కాంతిమంతమైన చంద్రుణ్ని ఆవిష్కరించినవాడు శుభకరుడు. ఆయనే రేయింబవళ్ళను ఒకదాని వెనుక ఒకటి వచ్చేలా చేశాడు. (అల్ ఫుర్ఖాన్: 61, 62)

సూర్యుణ్ణి ప్రకాశమానంగానూ, చంద్రుణ్ణి కాంతిమంతంగాను చేసినవాడు ఆయనే. మీరు సంవత్సరాల సంఖ్యను, లెక్కలను తెలుసుకోవటానికి చంద్రుని దశలను కూడా ఆయనే నిర్ధారించాడు. (యూనుస్ 10: 5)

రేయింబవళ్ళనూ, సూర్యచంద్రులనూ సృష్టించినవాడు కూడా ఆయనే. వాటిలో ప్రతిదీ తన కక్ష్యలో తేలియాడుతూ ఉంది. (అల్ అంబియా : 33)

(ఓ ప్రవక్తా!) ప్రజలు నిన్ను నెలవంకలను గురించి ప్రశ్నిస్తున్నారు కదూ! ఇది ప్రజల (ఆరాధనల) వేళలను, హజ్ కాలాన్ని నిర్ధారించటానికి (జరిగిన ఏర్పాటు) అని నువ్వు వారికి సమాధానం ఇవ్వు. (అల్ బఖర : 189)

సూర్యుడు తన నిర్ధారించబడిన కక్ష్యలోనే పయనిస్తున్నాడు. ఇది సర్వాధిక్యుడు, సర్వజ్ఞుడు అయిన అల్లాహ్ నిర్ధారించిన విధానం.

మరి చంద్రుని మజిలీలను కూడా మేము నిర్ధారించాము. తుదకు అది (వాడిపోయిన ఖర్జూరపు) పాత మండలా తయారవుతుంది.

చంద్రుణ్ణి పట్టుకోవటం సూర్యుని తరం కాదు. పగటిని మించి పోవటం రాత్రి వల్ల కాదు. అవన్నీ (తమ తమ నిర్ధారిత) కక్ష్యల్లో తేలియాడుతున్నాయి. (యాసీన్ : 38-40)

రేయింబవళ్ళూ, సూర్యచంద్రులు కూడా ఆయన(శక్తి) సూచనల లోనివే. మీరు సూర్యునికిగానీ, చంద్రునికి గానీ సాష్టాంగ ప్రణామం (సజ్దా) చేయకండి. నిజంగా మీరు అల్లాహ్ దాస్యం చేసేవారే అయితే వీటన్నింటినీ సృష్టించిన అల్లాహ్ ముందు సాష్టాంగపడండి. (హామీమ్ అస్సజ్దహ్ : 37)

అల్లాహ్ ఏ విధంగా రాత్రిని పగటిలోనికి, పగటిని రాత్రిలోనికి చొప్పిస్తున్నాడో నువ్వు గమనించటంలేదా? ఆయనే సూర్య చంద్రులను కూడా నియమబద్ధంగా చేశాడు. ప్రతి ఒక్కటి నిర్ణీత సమయం వరకు సాగిపోతున్నాయి. (లుఖ్మాన్ 31: 29)

ఆయన సూర్యచంద్రులను, నక్షత్రాలను తన ఆజ్ఞకు కట్టుబడి ఉండేవిధంగా సృష్టించాడు. (అల్ ఆరాఫ్ 7 : 54)

ఆయనే మీ కోసం రేయింబవళ్ళనూ, సూర్య చంద్రులను నియంత్రణలో పెట్టాడు. (అన్ నహ్ల్ 16: 12)

చంద్రుణ్ణి కాంతిమంతంగా చేశాడు. సూర్యుణ్ని దేదీప్య మానంగా చేశాడు. (నూహ్ 71: 16)

వ్యక్తి సంస్కార, సంఘ నిర్మాణ
నైతిక పథకం
సహజీవన భావనల పావురాయి
గీటురాయి
వారపత్రిక

# ఆరోగ్యం

సాదియా షబ్బీర్

ప్రవక్త(స) ఇలా ప్రవచించారు: రెండు వరాల విషయంలో మానవులు చాలా నిర్లక్ష్యం వహిస్తారు. 1. ఆరోగ్యం 2. తీరిక.

ఆరోగ్యం విషయంలో మనలో చాలా మంది నిర్లక్ష్యం వహిస్తుంటారు. కాని ఒక విశ్వాసి ఎప్పుడూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఒక హదీసులో ఇలా వుంది: "అల్లాహ్‌కు బలహీన విశ్వాసికంటే బలమైన విశ్వాసి చాలా ఇష్టం. అయితే ఇద్దరిలోనూ మేలుంది. హజ్రత్ అలీ (రజి) ఇలా పేర్కొనే వారు: ఎవరికయితే ఈ వరాలు లభించాయో వారికి ప్రపంచంలోని వరాలన్నీ లభించినట్లే. 1. కృతజ్ఞతలు తెలిపే నాలుక 2. స్మరించే హృదయం 3. కష్టపడే శరీరం 4. గుణవంతురాలైన భార్య.

ఆరోగ్యంగా ఉంటే మంచిగా ఆరాధనలు చేసుకోవచ్చు. ఇతరులకు సహాయపడ వచ్చు. సృష్టికర్తను సంతృప్తి పరచవచ్చు. సృష్టితాలను కూడా సంతృప్తిపరచవచ్చు.

అనారోగ్య సమస్యలకు కారణం ఆహారంలో హెచ్చుతగ్గులు చేయడం. హదీసుల్లో ఎక్కువగా తినడాన్ని వారించడం జరిగింది. ఒక హదీసులో ఇలా పేర్కొనడం జరిగింది: 'ఎవరయితే ఈ ప్రపంచంలో ఎప్పుడూ సుష్టుగా తిని ఉంటారు వారు పరలోకంలో ఆకలితో ఉంటారు'. హజ్రత్ ఆయిషా(ర) ఇలా పేర్కొన్నారు: ప్రవక్త(స) తన జీవిత కాలంలో ఏ రోజూ రెండు పూటలా కడుపు నిండా తినలేదు.

మరో హదీసులో ఇలా పేర్కొన్నారు : ప్రజలు తమ కడుపులు నింపుకుంటే వారి శరీరాలు బలహీనపడిపోతాయి. హృదయాలు కఠినం అవుతాయి. కోరికలు పెచ్చరిల్లుతాయి. ఎంత ఎక్కువగా తింటే కోరికలు అంత పెరుగుతాయి.

ముహమ్మద్ బిన్ వాసె ఇలా అంటారు : ఎవరయితే తక్కువగా తింటారో వారు ఏదయినా విషయాన్ని ఎక్కువగా అర్థం చేసుకోగలరు. ఇతరులకు అర్థమయ్యేలా వివరించనూగలరు. అమర్ బిన్ ఖైస్ ఇలా అంటారు : మీరు కడుపునిండా తినకండి. దానివల్ల హృదయం కఠినమవుతుంది. అబూ అయ్యూబ్ సఫ్యానీ (రహ్మ) ఇలా అంటారు : 'ఎక్కువ తినడం రోగాల్ని తెచ్చి పెడుతుంది'.

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. సంపద ఉండి, ఆరోగ్యం బాగాలేకపోతే ఆ సంపద దేనికీ పనికిరాదు.

ఒక హదీసులో ఈ విధంగా పేర్కొనడం జరిగింది: అనారోగ్యానికి ముందు ఆరోగ్యాన్ని భాగ్యంగా భావించండి.

మనిషి ఆరోగ్యంగా ఉంటే అన్ని పనులూ స్వయంగా చేసుకోగలడు. అన్ని రకాల సత్కార్యాలూ చేయగలడు. ఆరోగ్యంగా ఉంటే మనిషి మంచిగా నమాజ్ చేస్తాడు, ఉపవాసాలు ఉంటాడు. దానధర్మాలు చేస్తాడు. ఎవరికయినా ఏదైనా అవసరం వస్తే ఆ అవసరాన్ని తీరుస్తాడు, ఇతరుల పనుల్లో సహాయపడతాడు, హజ్ చేస్తాడు, రాత్రిళ్ళు లేచి తహజ్జుద్ నమాజ్ చేస్తాడు, ఖుర్ఆన్ పారాయణం చేస్తాడు. జిక్ర్ చేస్తాడు, అన్ని రకాల సత్కార్యాలు చేయ గలుగుతాడు.

మరి అదే మనిషి అనారోగ్యానికి గురైతే బలహీనపడిపోతాడు. శరీరంలోని నిస్సత్తువ ఆవహిస్తుంది. నడిచే, లేచే శక్తి సామర్థ్యాలు అతనిలో ఉండవు. చివరికి తన పని చేసు కోవడానికి ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తుంది. ఇలాంటి సందర్భంలో అతను స్వయంగా ఏ సత్కార్యం చేయలేడు. నమాజ్ సరిగ్గా చేయలేడు, ఉపవాసాలు ఉండలేడు, ఇతరులకు సహాయం కూడా చేయలేడు.

ఆరోగ్యం విషయంలో మనం చాలా జాగ్రత్త వహించాలి. చేతులారా ఆరోగ్యాన్ని పాడు చేసుకోకూడదు. సాధారణంగా అనారోగ్యానికి కారణం ఆహారపు అలవాట్లు.. వ్యాయామం చేయకపోవడం.

ఈ విషయాలలో చాలా జాగ్రత్తగా ఉండాలి. పోషకాలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. నేడు మార్కెట్‌లో అనేక రకాల ఆహార వస్తువులు, జంక్ ఫుడ్స్ వచ్చాయి. వాటికి వీలైనంత దూరంగా ఉంటేనే మంచిది. కూరగాయలు, ఫ్రూట్స్, డ్రైఫ్రూట్స్, ఇంటి ఆహారానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి. శీతల పానీయాలకు దూరంగా ఉండాలి. హోటల్ ఫుడ్స్‌కు అలవాటు పడకూడదు.

చాలా మంది సమయానికి తినకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు తెచ్చిపెట్టు కుంటున్నారు. పనులు ఎన్ని ఉన్నా సమయానికి తినడం మానకూడదు. పనులు ఎప్పుడూ ఉండేవే. కాని అనారోగ్యం బారిన పడితే ఏ పనీ చేసుకోలేము. పనులు చేసుకోవాలంటే ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యంగా ఉండాలంటే సమయానికి భోజనం చేయాలి.

అదేవిధంగా ప్రతి రోజూ వ్యాయామం చేయాలి. దీనిని జీవితంలో భాగంగా చేసుకోవాలి. ప్రతి రోజూ మూడు పూటలా భోజనం ఎలా చేస్తున్నామో అదేవిధంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఏదో ఒక పూట వ్యాయామం తప్పనిసరిగా చేయాలి. పనుల్లో పడి వ్యాయామం చేయడం మరిచిపోకూడదు. వ్యాయామం చేయడం వల్ల మనిషి మనసు ప్రశాంతంగా ఉంటుంది. మనిషి ఆరోగ్యంగా కూడా ఉంటాడు.

ఆరోగ్యం ఒక విధంగా మనకు లభించిన అమానతు. దాన్ని మనం జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఆరోగ్యం విషయంలో మన నిర్లక్ష్యం మనకే నష్టదాయకం. కనుక అనారోగ్యం బారిన పడకముందే ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుదాం.

# తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిస్టర్డ్) ఇస్లామీ సాహిత్యం - వివరాలు

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| **ఖుర్ఆన్ (Quran)** | | |
| 01. దివ్యఖుర్ఆన్ | 14 | 375 |
| 02. ఖుర్ఆన్ అవగాహనకు మూలసూత్రాలు | 32 | 25 |
| 03. అల్ ఫాతిహా | 52 | 12 |
| 04. దివ్య ఖుర్ఆన్ 30వ భాగం | 57 | 40 |
| 05. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-10 | 87 | 300 |
| 06. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-1 | 131 | 200 |
| 07. ఖుర్ఆన్ దైవ గ్రంథం | 137 | 20 |
| 08. **The Holy Quran is Infallabil (English)** | 173 | 150 |
| 09. దివ్య ఖుర్ఆన్ భావానువాదం | 216 | 200 |
| 10. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-2 | 218 | 250 |
| 11. ఖుర్ఆన్ గమ్యపథం | 222 | 15 |
| 12. దివ్య ఖుర్ఆన్‌లోని పారిభాషికాలు | 242 | 50 |
| 13. ఖుర్ఆన్ వెలుగు | 253 | 25 |
| 14. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-4 | 260 | 250 |
| 15. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-5 | 272 | 250 |
| 16. ఖుర్ఆన్ సౌరభాలు | 278 | 160 |
| 17. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-6 | 286 | 350 |
| 18. దివ్యఖుర్ఆన్ పరిచయం | 288 | 100 |
| 19. ఖుర్ఆన్ అవగాహనం-సూరె నూర్ | 294 | 100 |
| 20. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-7 | 296 | 350 |
| 21. దివ్యఖుర్ఆన్ కుటుంబ వ్యవస్థ | 298 | 30 |
| 22. ఖుర్ఆన్ వెలుగులో యువకులు | 301 | 75 |
| 23. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి- 8 | 308 | 400 |
| 24. ఖుర్ఆన్ అవగాహనం - సంపుటి-3 | 1249 | 300 |
| 25. **E- Quran (M.P.3` Software CD)** | 8002 | 30 |
| **హదీసు పుస్తకాలు (Hadees Books)** | | |
| 26. హదీసు వెలుగు | 77 | 175 |
| 27. ప్రవక్త ప్రవచనం | 80 | 100 |
| 28. మాటల ముత్యాలు | 98 | 40 |
| 29. సూక్తి శతకం (పద్యరూపం) | 176 | 15 |
| 30. హదీసు ప్రబోధిని-1 | 195 | 150 |
| 31. సహీహ్ బుఖారీ-1 | 279 | 300 |
| 32. సహీహ్ బుఖారీ-2 | 287 | 250 |
| **32ఎ. సహీహ్ బుఖారీ-3** | **334** | **400** |
| 33. ఉన్నత వ్యక్తిత్వానికి ఉత్తమ గుణాలు | 295 | 25 |
| **ప్రవక్త ముహమ్మద్ (స) జీవితం (Seerath Books)** | | |
| 34. మహాప్రవక్త ముహమ్మద్ (స) | 13 | 150 |
| 35. హేతువు కాంతిలో దైవప్రవక్త (స) | 18 | 20 |
| 36. ఆదర్శమూర్తి | 21 | 25 |
| 37. దివ్య ఖుర్ఆన్ ముహమ్మద్ (స) రచనకాదు | 23 | 12 |
| 38. ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ | 73 | 30 |
| 39. దివ్య గ్రంథంలో దైవప్రవక్త | 81 | 10 |
| 40. ప్రియ ప్రవక్త | 91 | 25 |
| 41. ఎడారి పువ్వు | 125 | 150 |
| 42. మానవ మహోపకారి ముహమ్మద్ (స) (చిన్నది) | 138 | 15 |
| 43. మిలాద్ ఉన్ నబీ (స) | 162 | 8 |
| 44. ప్రవక్త పలుకులు - జరిగిన సంఘటనలు | 169 | 15 |
| 45. భారతీయ ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్ (స) | 237 | 40 |
| 46. మానవ మహోపకారి ముహమ్మద్ (స) (పెద్దది) | 269 | 150 |
| 47. ముహమ్మద్ (స) అందరి కోసం | 280 | 40 |
| 48. Muhammad The Prophet of Islam(PBHU)-English | 293 | 20 |
| 49. ప్రవక్త జీవితం - ఆదర్శ దృశ్యమాలిక | 246 | 35 |
| 50. ప్రియ ప్రవక్త(స) విశిష్ట వ్యక్తిత్వం | 300 | 30 |
| 51. అందరి ప్రవక్త ముహమ్మద్ (స) | 310 | 30 |
| **జీవిత చరిత్రలు (Life Histories)** | | |
| 52. దైవప్రవక్తలు - 1 | 7 | 15 |
| 53. దైవప్రవక్తలు - 2 | 39 | 15 |
| 54. దైవప్రవక్తలు - 3 | 40 | 15 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| 55. దైవప్రవక్తలు - 4 | 42 | 30 |
| 56. ప్రవక్త సందేశం | 56 | 25 |
| 57. హజ్రత్ ఉమర్ ఫారూఖ్-యె-ఆజం (రజి) | 109 | 35 |
| 58. హజ్రత్ ఉస్మాన్ గని (రజి) | 115 | 20 |
| 59. ప్రవక్త వారి ప్రాణ మిత్రులు | 118 | 35 |
| 60. హజ్రత్ అబూబక్ర్ సిద్ధీఖ్ (రజి) | 119 | 25 |
| 61. హజ్రత్ అలీ (రజి) | 120 | 25 |
| 62. దైవ దౌత్యం ముగింపు | 123 | 30 |
| 63. హజ్రత్ ఆయెషా సిద్ధీఖా (ర.అన్హా) | 126 | 40 |
| 64. హజ్రత్ ఇమామ్ హుసైన్ (రజి) | 145 | 12 |
| 65. ఒయాసిస్సు | 208 | 36 |
| 66. ప్రవక్త (స) కుమార్తెలు | 284 | 25 |
| **జమాఅతె ఇస్లామీ హింద్ ఉద్యమ సాహిత్యం (History of J.I.H)** | | |
| 67. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 1 | 83 | 40 |
| 68. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 2 | 94 | 35 |
| 69. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 3 | 114 | 80 |
| 70. జమాఅతె ఇస్లామీ హింద్ ప్రాధాన్యతలు | 122 | 15 |
| 71. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 5 | 192 | 80 |
| 72. జమాఅతె ఇస్లామీ హింద్ చరిత్ర - 4 | 197 | 50 |
| 73. జమాఅతె ఇస్లామీ హింద్ సందేశం భారత దేశం భవిష్యత్తు | 214 | 14 |
| 74. సత్యధర్మంలో సంఘ జీవనం | 255 | 35 |
| 75. ఇస్లామీయ ఉద్యమం | 258 | 80 |
| 76. ఇస్లామీయ ఉద్యమం, కార్యకర్తలసంబంధాలు | 263 | 30 |
| 77. ఇస్లామీయ ఉద్యమం, విజయానికి సోపానాలు | 265 | 35 |
| **సందేశ సాహిత్యం (Dawa Literature)** | | |
| 78. ధర్మ సంస్థాపనం | 1 | 25 |
| 79. ఇస్లాం పరిచయం | 2 | 25 |
| 80. ఇస్లాం వాస్తవికత (ఖుత్బాత్-2) | 4 | 25 |
| 81. మరణానంతర జీవితం | 12 | 15 |
| 82. శ్రేయస్కర మార్గం | 15 | 25 |
| 83. కారుణ్య వ్యవస్థ | 24 | 25 |
| 84. ఇదియే ఇస్లాం | 27 | 90 |
| 85. యదార్థమేది? | 28 | 15 |
| 86. లోకశాంతి | 30 | 15 |
| 87. దైవ నియమావళి | 31 | 12 |
| 88. ఇస్లామీ మతధర్మం | 37 | 20 |
| 89. సత్యధర్మం | 38 | 25 |
| 90. నేను ఆరాధించే ఇస్లాం | 41 | 60 |
| 91. సాక్ష్యం మానవాళి సమక్షంలో | 43 | 25 |
| 92. ధర్మపథంలో జీవన రథం | 51 | 18 |
| 93. నిర్మాణం - విచ్ఛిన్నం | 53 | 25 |
| 94. ప్రభువు పిలుస్తున్నాడు | 71 | 60 |
| 95. మానవులంతా ఒక్కటే | 89 | 20 |
| 96. మానవ సేవ | 92 | 15 |
| 97. సామాజిక న్యాయం | 96 | 10 |
| 98. భారతీయ సమాజంలో పరమత సహనం | 100 | 30 |
| 99. భారత దేశంలో ఇస్లాం సందేశం | 104 | 35 |
| 100. సత్యాన్వేషణ | 106 | 25 |
| 101. మానవుల్లో సోదర భావం | 110 | 15 |
| 102. శాంతి ఎలా స్థాపించబడుతుంది? | 111 | 30 |
| 103. ఇస్లాం అధ్యయనం ఎందుకు చేయాలి? | 112 | 15 |
| 104. సత్య సందేశం - ముస్లిమేతరులు | 168 | 20 |
| 105. ఇస్లాం ధ్యేయం ఏమిటి? | 182 | 30 |
| 106. ఇస్లామీయ వ్యవస్థలో ముస్లిమేతరులహక్కులు | 189 | 25 |
| 107. ఏకేశ్వరవాదమంటే? | 202 | 20 |
| 108. ఏకేశ్వరవాద మౌలిక భావన | 281 | 40 |
| **దళితులు - ఇస్లాం (Dalit-Islam)** | | |
| 109. అంటరానితనం | 25 | 2 |
| 110. దళితులసముద్ధరణ - ఇస్లాం | 200 | 50 |

| పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|
| **బాలల సాహిత్యం (Children's Literature)** | | |
| 111 ఖుర్ఆనీ గాథలు | 9 | 10 |
| 112. నీతి కథలు - 1 | 33 | 15 |
| 113. నీతి కథలు - 2 | 34 | 15 |
| 114. నీతి కథలు - 3 | 44 | 20 |
| 115. నీతి కథలు - 4 | 45 | 20 |
| 116. విరిసిన మొగ్గలు | 50 | 10 |
| 117. ప్రియమైన అమ్మకు | 60 | 10 |
| 118. తీర్పులు | 62 | 20 |
| 119. ఈ తల్లి ఒడిలో | 63 | 15 |
| 120. మహనీయులబాట-1 | 66 | 35 |
| 121. మహనీయులబాట-2 | 67 | 35 |
| 122. మణిహారం -1 | 68 | 12 |
| 123. మణిహారం - 2 | 69 | 15 |
| 124. ఇస్లాం ప్రబోధిని - 1 | 86 | 55 |
| 125. ఇస్లాం ప్రబోధిని - 2 | 99 | 60 |
| 126. ఇస్లాం ప్రబోధిని - 3 | 108 | 80 |
| 127. బాలశ్రామికులు | 121 | 10 |
| 128. ఇస్లాం ప్రబోధిని - 4 | 127 | 80 |
| 129. బాలలసంవత్సరం - ఇస్లామీ సందేశం | 171 | 10 |
| 130. బాలబాలికలకు ఖుర్ఆన్ పరిచయం | 185 | 30 |
| 131. బాలబాలికలు - ఇస్లాం పరిచయం | 212 | 30 |
| 132. భోలా భయ్యా | 217 | 15 |
| 133. బాలబాలికలకు మంచి కథలు | 221 | 25 |
| 134. బాలవనం | 268 | 80 |
| 135. బుష్రా ఉత్తరాలు | 8003 | 5 |
| 136. దానా హకీం | 135 | 25 |
| **చరిత్ర (History)** | | |
| 137. షహీద్-యె-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్ | 140 | 40 |
| 138. మైసూర్ పులి - టిప్పు సుల్తాన్ | 141 | 40 |
| 139. భారత స్వాతంత్రోద్యమం - ముస్లిములు | 142 | 40 |
| 140. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం మహిళలు | 150 | 160 |
| 141. భారత స్వాతంత్ర్యోద్యమం - ముస్లిం యోధులు-1 | 174 | 200 |
| 142. భారత స్వాతంత్ర్యోద్యమం-ముస్లిం ప్రజా పోరాటాలు | 175 | 100 |
| 143. మత సామరస్యం - ఔరంగజేబ్ | 203 | 40 |
| 144. 1857 - ముస్లిములు 1857 | 219 | 150 |
| 145. భారత దేశ సంస్కృతిపై ఇస్లాం, ముస్లింల ప్రభావం | 262 | 35 |
| **మహిళలసాహిత్యం (Women Literature)** | | |
| 146. పరదా ప్రగతికి ప్రతిబంధకమా? | 20 | 15 |
| 147. మహిళలఉపాధి - పరిధులు, అవసరాలు | 165 | 15 |
| 148. మగువలమాటలు | 188 | 30 |
| 149. మర్యం జమీలాతో ఇంటర్వ్యూ | 198 | 15 |
| 150. మహిళలు - మస్జిద్ | 223 | 15 |
| 151. భారత నారి | 226 | 16 |
| 152. ఇస్లామీయ ఉద్యమంలో మహిళలు | 256 | 15 |
| 153. పరదా | 261 | 100 |
| 154. ఇస్లాంలో మహిళలు | 276 | 35 |
| 155. ఇస్లాంలో మగువ | 311 | 70 |
| **కుటుంబ జీవితం (Family Life)** | | |
| 156. నికాహ్ ప్రసంగం | 26 | 10 |
| 157. దాంపత్య నియమాలు | 139 | 20 |
| 158. భ్రూణ హత్యలు | 151 | 12 |
| 159. బహుభార్యాత్వం-ఎప్పుడు? ఎందుకు? | 152 | 25 |
| 160. వివాహ సంబంధాలఎంపిక ఎలా చేయాలి? | 153 | 12 |
| 161. ఉమ్మడి కుటుంబం - ఇస్లాం | 154 | 15 |
| 162. వివాహ సంబంధాలు - అసమానతా భావాలు | 155 | 12 |
| 163. తలాఖ్ | 156 | 20 |
| 164. లింగ వివక్ష | 157 | 12 |
| 165. సంతానానికి శిక్షణ | 158 | 15 |
| 166. వివాహాలు - దుబారా ఖర్చులు | 159 | 15 |
| 167. కట్న కానుకలు - వారసులఆస్తిహక్కులు | 164 | 15 |
| 168. లైంగిక సంబంధాలు - ప్రకృతి నియమాలు | 172 | 35 |
| 169. తల్లిదండ్రులు, సంతానం - హక్కులు, బాధ్యతలు | 177 | 25 |
| 170. బాల్య వివాహాలు ఇస్లామ్ | 230 | 12 |
| 171. ఇస్లాంలో భరణం | 243 | 25 |
| 172. ఇస్లాంలో నికాహ్ భావన | 267 | 25 |
| **రమజాన్ (Ramadan Books)** | | |
| 173. రమజాన్ శుభాలకు అర్హులు | 148 | 12 |
| 174. రమజాన్ సత్కార్యాలసమాహారం | 149 | 30 |
| 175. రమజాన్‌కు స్వాగతం | 181 | 25 |
| 176. రమజాన్ ఉపవాసాలు | 186 | 30 |
| 177. ఆధ్యాత్మిక ప్రక్షాళన - రోజా | 306 | 120 |
| **హజ్జ్(Hajj)** | | |
| 178. హజ్జ్ పరమార్థం | 133 | 10 |
| 179. త్యాగనిరతి | 199 | 10 |
| 180. హజ్జ్ యాత్ర | 238 | 40 |
| **ఆర్థికఅంశాలు (Economical Matters)** | | |
| 181. పెట్టుబడిదారీ, సామ్యవాదం, ఇస్లాం | 61 | 15 |
| 182. మానవుని ఆర్థిక సమస్యలు-ఇస్లామీయ పరిష్కారం | 206 | 30 |
| 183. బ్యాంకింగ్, ఇన్స్యూరెన్స్ రంగాలు - ఇస్లాం | 229 | 20 |
| 184. ఆధునిక యుగంలో వడ్డీపై నిషేధం సాధ్యమా? | 257 | 35 |
| 185. వడ్డీ కీడు | 259 | 35 |
| 186. ఆధునిక ఆర్థిక సిద్ధాంతాలు | 8004 | 12 |
| **వివిధ అంశాలపై ఇస్లామీయ సాహిత్యం (Other Literature)** | | |
| 187. నమాజ్ | 5 | 20 |
| 188. ధర్మపథం | 8 | 15 |
| 189. ముఖ్య హితవులు | 10 | 25 |
| 190. కలిమ-యె-తయ్యిబా అర్థం | 16 | 15 |
| 191. ఈమాన్ వాస్తవికత (ఖుత్బాత్-1) | 17 | 35 |
| 192. ఇస్లాం మరియు అజ్ఞానం | 19 | 20 |
| 193. మతము-రాజకీయం | 29 | 10 |
| 194. ఇస్లాం శిక్షణ | 35 | 40 |
| 195. ఆరాధనలు | 36 | 30 |
| 196. ఇస్లాం రాజకీయ సిద్ధాంతం | 46 | 25 |
| 197. భవబంధాలు మోక్షానికి ప్రతిబంధకాలా? | 47 | 10 |
| 198. సందేహాలు - సమాధానాలు | 49 | 100 |
| 199. జుమా ప్రసంగాలు | 54 | 150 |
| 200. ముస్లిం పర్సనల్ లా | 58 | 35 |
| 201. ఇస్లాం దృష్టిలో మద్య నిషేధం | 64 | 25 |
| 202. ఇస్లాం అపార్థాలమబ్బుల్లో | 65 | 200 |
| 203. నమాజ్ పుస్తకం | 70 | 25 |
| 204. సంకెళ్ళు | 72 | 60 |
| 205. వెన్నెలతెరలు | 74 | 75 |
| 206. ఆరాధనలవాస్తవికత (ఖుత్బాత్-3) | 75 | 35 |
| 207. ఇస్లామీయ జీవన సరళి | 76 | 175 |
| 208. జకాత్ వాస్తవికత (ఖుత్బాత్-4) | 78 | 25 |
| 209. హజ్ వాస్తవికత (ఖుత్బాత్-5) | 79 | 35 |
| 210. మానవ హక్కులు | 82 | 15 |
| 211. దైవదాస్యమే మానవ ఔన్నత్యం | 84 | 15 |
| 212. జాతీయ సమైక్యత | 85 | 10 |
| 213. బైబిల్‌లో ముహమ్మద్ (స) | 88 | 25 |
| 214. మానవులు - సమస్యలు | 90 | 40 |
| 215. దైవ మార్గంలో సతత సమరం - జిహాద్ | 93 | 15 |
| 216. టెర్రరిజం - ఇస్లామీయ బోధనలు | 95 | 18 |
| 217. హజ్రత్ సాలమ్ (రజి) | 97 | 8 |
| 218. ఇస్లాం పరిభాషలో జిహాద్ | 101 | 70 |
| 219. నవయుగం - నవతరం | 102 | 15 |
| 220. రండి! ఈ ప్రపంచాన్ని మార్చేద్దాం | 103 | 25 |
| 221. ఇస్లాం ఉగ్రవాదానికి వ్యతిరేకం | 105 | 30 |
| 222. పరలోక భావన భారతీయ సంప్రదాయాలు | 107 | 25 |
| 223. అమెరికాలో నవముస్లింలవాస్తవ గాథలు | 113 | 15 |
| 224. నిన్ను నీవు తెలుసుకో | 116 | 15 |

| | పుస్తకం పేరు | బుక్ కోడ్ | వెల |
|---|---|---|---|
| 225. | స్వీయ సంస్కరణ | 117 | 15 |
| 226. | ధర్మపథంలో అవరోధాలు | 124 | 12 |
| 227. | మధురమైన మాటలు | 128 | 10 |
| 228. | ఖుర్‌ఆన్ 24 ఆయత్‌లు అభ్యంతరాలు | 129 | 15 |
| 229. | తూర్పుతావి | 130 | 30 |
| 230. | ఒక మనిషి, రెండు వైఖరులు | 132 | 15 |
| 231. | క్యాంపస్ గైడ్ | 134 | 50 |
| 232. | తెలుగు అధికార భాష కావాలంటే? | 136 | 40 |
| 233. | ప్రపంచ మతాలు - ఇస్లాం | 143 | 50 |
| 234. | మేరాజ్ యాత్ర - సందేశం | 144 | 20 |
| 235. | ఒడి నుండి సమాధి వరకు | 146 | 25 |
| 236. | అంతరిక్ష అధ్యయనం - దివ్య ఖుర్‌ఆన్ | 147 | 150 |
| 237. | దిక్సూచి - విజయపథానికి | 160 | 100 |
| 238. | జాతి నిర్మాణంలో నైతిక విలువలు | 161 | 15 |
| 239. | యదార్ధాలఅద్దంలో కామన్ సివిల్ | 163 | 25 |
| 240. | దైవ సాన్నిధ్యం కోసం ఏం చేయాలి? | 166 | 10 |
| 241. | మహాప్రవక్త సహచరులు - సందేశ సరళి | 167 | 20 |
| 242. | ఇస్లామీ ఉద్యమం - కార్యకర్తలు | 170 | 15 |
| 243. | ఇస్లాం సుశిక్షణా వ్యవస్థ | 178 | 25 |
| 244. | విపులా చ పృథ్వి | 179 | 70 |
| 245. | ఉర్దూ సాహిత్యం | 180 | 100 |
| 246. | శిక్షణకు తొలి మెట్టు | 183 | 20 |
| 247. | విజయానికి ఏకైక మార్గం ఇస్లాం | 184 | 15 |
| 248. | సాహిత్యం, వాద వివాదాలు | 187 | 18 |
| 249. | మానవ సేవ - దైవదాస్యం | 190 | 15 |
| 250. | బర్జఖ్ (పితృలోకం) | 191 | 35 |
| 251. | మద్రాసు ప్రసంగం | 193 | 18 |
| 252. | ముస్లిం వేడుకోలు | 194 | 50 |
| 253. | పరిస్థితులు - మన బాధ్యతలు | 196 | 12 |
| 254. | సందేశ ప్రచార ఉపాయం | 201 | 100 |
| 255. | ఇస్లాం వెలుగులో సామాజిక న్యాయం | 204 | 12 |
| 256. | దైవప్రవక్త (స) సందేశసరళి - మన బాధ్యతలు | 205 | 25 |
| 257. | ఇస్లాంలో బహుదైవారాధన లేదు | 207 | 20 |
| 258. | ఇస్లాంపై విమర్శలు, జవాబులు | 209 | 60 |
| 259. | నెలవంక | 210 | 86 |
| 260. | మరణం నుండి మట్టిపాలయ్యేదాక | 213 | 20 |
| 261. | కందక సంకేతాలు | 215 | 40 |
| 262. | ధర్మప్రవేశంలో నిర్బంధం లేదు | 220 | 25 |
| 263. | ఇస్లాం మార్గం | 224 | 100 |
| 264. | మహావృక్షాలు (మౌలానా మౌదూది గృహస్థ జీవితం) | 225 | 30 |
| 265. | ఇస్లాం సందేశం - నియమ నిబంధనలు | 227 | 15 |
| 266. | ఇస్లాం పిలుపు | 228 | 120 |
| 267. | సందేశ కార్యకలాపాలకు మార్గదర్శక సూత్రాలు | 231 | 30 |
| 268. | 99 పవిత్రమైన అల్లాహ్ పేర్లు | 232 | 85 |
| 269. | ఇస్లాం ఆవశ్యకత | 240 | 40 |
| 270. | ప్రియమైన మీకు | 241 | 20 |
| 271. | సత్యధర్మంలో సమతాభావం | 244 | 60 |
| 272. | సక్సెస్ సూక్తులు | 245 | 30 |
| 273. | పూలరెమ్మ | 247 | 30 |
| 274. | ఉద్యమంలో స్తబ్దత | 249 | 50 |
| 275. | ఇస్లాం ప్రాముఖ్యత - హిందూ ధర్మం దృష్ట్యా | 250 | 20 |
| 276. | ఒక చిన్న మాట | 251 | 12 |
| 277. | యువత సమస్యలు - పరిష్కారాలు | 252 | 100 |
| 278. | విశ్వాస మాధుర్యం | 254 | 35 |
| 279. | ధర్మసంస్థాపనం మన బాధ్యత | 264 | 70 |
| 280. | బహుదూరపు బాటసారి | 266 | 30 |
| 281. | మానవ హక్కుల రక్షణ- ఇస్లాం | 270 | 90 |
| 282. | అనుబంధాలు | 271 | 90 |
| 283. | ఇస్లాం ఉగ్రవాదమా? ఆదర్శవాదమా? | 273 | 70 |
| 284. | ఇస్లాం సంస్కృతీ సౌరభాలు | 274 | 100 |
| 285. | సత్యాన్ని తెలుసుకో | 275 | 20 |
| 286. | యేసుక్రీస్తు ఈసా (అలై) అందించిన శుభవార్త | 277 | 30 |
| 287. | స్త్రీ పురుష సమానత్వం | 282 | 30 |
| 288. | ఇస్లామీయ సంస్కృతి | 283 | 15 |
| 289. | ఇస్లామీయ వ్యక్తిత్వం | 289 | 200 |
| 290. | **Sang-e-Meel (Urdu)** | 290 | 200 |
| 291. | ఇస్లామేతర రాజ్యం- ముస్లిములు | 291 | 50 |
| 292. | శ్రేష్ఠసమాజం గమనం-గమ్యం | 299 | 50 |
| 293. | షిర్క్ వాస్తవికత | 304 | 120 |
| 294. | మనిషీ! నీ సృష్టికర్తను తెలుసుకో! | 305 | 100 |
| 295. | మారూఫ్ వ మున్కర్ | 307 | 200 |
| 296. | ఇస్లామీ ధర్మావగాహన | 1210 | 130 |
| 297. | ముస్లిం పర్సనల్ లా నైతిక & న్యాయ సమస్యలు ముస్లిం మహిళల సమస్యలు - పరిష్కారాలు | ---- | 30 |
| 298. | ఆలోచించడం నేరం కాదు | 309 | 70 |
| 300. | అందరి ప్రవక్త ముహమ్మద్ | 310 | 30 |
| 301. | ఇస్లాంలో మగువ | 311 | 70 |
| 302. | ఇస్లాం ప్రబోధిని (నర్సరీ) | 312 | 35 |
| 303. | ఇస్లాం ప్రబోధిని (జూనియర్ కె.జి) | 313 | 35 |
| 304 | ఇస్లాం ప్రబోధిని (సీనియర్ కె.జి) | 314 | 35 |
| 305 | ఇస్లాం ప్రబోధిని (1వ తరగతి) | 315 | 35 |
| 306 | ఇస్లాం ప్రబోధిని (2వ తరగతి) | 316 | 35 |
| 307 | ఖుర్‌ఆన్ వైశిష్ట్యాలు | 317 | 60 |
| 318 | రండి! నిజ ఆరాధ్య దైవాన్ని కలుసుకోండి! | 318 | 120 |
| 319 | ఆలోచనలు | 319 | 200 |
| 320 | విశ్వాసుల మాతృమూర్తి సయ్యిదా ఖదీజా (ర.అ) | 320 | 480 |
| 321 | ఖుర్‌ఆన్ అవగాహనం (9వ సంపుటి) | 321 | 400 |
| 322 | Islamiyat (**Nursery)** | 322 | 30 |
| 323 | Islamiyat (Junior K.G.) | 323 | 35 |
| 324 | Islamiyat (Senior K.G.) | 324 | 35 |
| 325 | Islamiyat (Class - 1) | 325 | 50 |
| 326 | Islamiyat (Class - 2) | 326 | 50 |
| 327 | ఇస్లాం ప్రాథమిక శిక్షణ | 327 | 40 |
| 328 | ఇస్లాం కీ బునియాదీ తాలీమ్ (ఉర్దూ) | 328 | 40 |
| 329 | ఉజ్వల తారలు | 329 | 300 |
| 330 | తెలుగు వర్ణమాల | 330 | 150 |
| 331 | భాషణ | 331 | 100 |
| 332 | ఎంత అద్భుతం ఈ ఖుర్‌ఆన్ | 332 | 50 |
| **333** | **విశ్వాసుల మాత సయ్యిదా ఆయిషా (ర.అ.)** | **333** | **300** |
| **334** | **సహీహ్ బుఖారి (3వ భాగం)** | **334** | **400** |
| **335** | **వృద్ధాప్యం నివారణోపాయం** | **335** | **80** |
| **336** | **ముస్లిం మహిళల హక్కులు** | **336** | **180** |
| **337** | **ప్రవక్త ముహమ్మద్ (స) ఉపాధ్యాయునిగా...** | **337** | **40** |
| **338** | **ఇస్లామీయ విద్యా సిద్ధాంతం** | **338** | **40** |
| **339** | **సహీహ్ బుఖారి (4వ భాగం)** | **339** | **400** |
| **340** | **జమాఅతె ఇస్లామీ హింద్ నిబంధనావళి** | **340** | **40** |
| **341** | **మానవాళికి మార్గదర్శి ప్రవక్త ముహమ్మద్ (స)** | **341** | **30** |
| **342** | **ఇస్లామీయ పరిభాషలో జిహాద్ (2వ బాగం)** | **342** | **200** |
| **343** | **మరో జీవితం** | **343** | **40** |
| **344** | **మారుతున్న ప్రపంచం ఇస్లామీయ ఆలోచనా విధానం** | **344** | **200** |
| **345** | **సహీహ్ బుఖారి (5వ భాగం)** | **345** | **450** |
| **346** | **హదీసు పరిమళం (1-8 భాగాల సెట్)** | | **2,820** |
| **347** | **ఖుర్‌ఆన్ పదాల అర్థాలు (అరబీ & ఉర్దూ)** | | **600** |
| **348** | మానవ మహోపకారి ముహమ్మద్ (స) (మౌలానా ఖాలిద్ సైఫుల్లా రహ్మానీ) | | **100** |
| **349** | **ఓ మిత్రమా నీ జీవిత పయనమెటు?** | **346** | **25** |
| **350** | **ఖుర్‌ఆన్ జీవన కళ** | **347** | **60** |
| **351** | **ఆదర్శమూర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్** | **348** | **400** |
| **352** | **ఇస్లామీయ ఉద్యమం మహిళలు** | **349** | **180** |
| **353** | **సత్యధర్మ సమభావన వాస్తవికత** | **350** | **60** |
| **354** | **హిజాబ్ (బురఖా)** | **351** | **30** |
| **355** | **మహిళల శ్రమదోపిడి** | **352** | **30** |
| **356** | **మనిషి నీ పుట్టుక ఎంత అద్భుతం** | **353** | **30** |
| **357** | **ముహమ్మద్ ప్రవక్త (సఅసం) చూపిన జీవని, ప్రబోధనలు** | **354** | **30** |

**Bank Details: TELUGU ISLAMIC PUBLICATIONS TRUST**
**Central Bank of India, Noor Khan Bazar Branch, Hyderabad**
**A/c. No. 1042789779 IFSC Code. CBIN0282407**
**మరిన్ని వివరాలకు సంప్రదించండి: ✆ 9700255736, 9490627650**

Edited, Printed & Published by S.M. Mallick on behalf of Telugu Islamic Publications, Typeset at "Geeturai Graphics", Printed at Cosmic Printers, Lakkadkot, Hyderabad-2, RNI R.No.37796/81, Postal Regn. No.HSE/422/2023-2025 Phone: 24564583. **e-mail : geeturaiweekly@gmail.com**